
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 08, జూన్ 2025 16 పేజీలు

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

8లో...



# కాజేసిన బియ్యాన్ని కక్కించేదెప్పుడో

2లో..



- వేదికలకే పరిమితమైన ఉన్నతాధికారులు
- ఆగని అక్రమార్కుల ఆటలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- గోదాముల్లో నిల్వ ఉన్న బియ్యం భద్రమేనా !

*భువనగిరి, ప్రభాతవార్త :*

సివిల్‌సప్లై గోదాముల్లో బియ్యాన్ని మింగిన అక్రమార్కుల నుంచి రికవరీ చేసేది ఎలా అని సంబంధిత అధికారులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కంచె చేను మేసిందన్న చందంగా ఆలేరు,

# త్యాగాలకు ప్రతీక బక్రీద్

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



8లో...

# నేటి నుంచి మృగశిర కార్తె

చల్లబడనున్న వాతావరణం

- చేప ప్రసాదము పంపిణీకి సిద్ధం
- వర్షాకాలం ఆరంభానికి సూచిక
- వ్యవసాయ పనులకు రైతులు సమాయత్తం







2లో...

# ముగిసిన ధాన్యం కొనుగోళ్ళు



2లో..

- ఊపిరి పీల్చుకున్న అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

*భువనగిరి, జూన్ 7 ప్రభాతవా*

గతానికి భిన్నంగా ప్రస్తుత యాసంగి సీజన్ లో దాన్యం కొనుగోలు నిర్వహణ సజావుగా జరగడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. గతంలో లారీల,, హమాలీల,గన్నిల సమస్యలు ఒకవైపు, మిల్లర్ల కొరివిల నడుమ అన్నదాతలు ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి మరో వైపు పడరాని ప్లాట్లుపడేవారు. ఇటువంటి సమస్యలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడ ఉత్పన్నం కాకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను మిల్లులకు తరలించే వరకు ప్రత్యేక దృష్టి సారించడంతో ఎక్కడ ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు.

## డిజిటల్ క్లాసుల పేరుతో పేరెంట్స్‌కు కుచ్చుటోపి...

2లో..

# ఫౌండేషన్ పేరుతో ఫీజులుం

*.ఆలేరు, జూన్ 7 ప్రభాతవా*

ఆలేరులో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల దోపిడి రోజు రోజుకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. వ్యాపారం ధోరణి లోఉన్న కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆర్థిక దోపిడీకి పాల్పడడంతో పేద, సామాన్యుడికి ప్రైవేటు పాఠశాల విద్య అందని ద్రాక్షగా మారింది. ఇట్టి విషయాన్ని విద్యాశాఖ అధికారులకు పేరెంట్స్ తెలియజేస్తున్నప్పటికీ స్పందించకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని విద్యాశాఖ....
- చర్యలు తీసుకుని న్యాయం చేయాలన్న పేరెంట్స్...



## పేదింటి అడపడుచులకు వరం కళ్యాణలక్ష్మి పథకం



16లో...

# ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

*భువనగిరి, జూన్ 7 ప్రభాతవా*

గతానికి భిన్నంగా ప్రస్తుత యాసంగి సీజన్ లో దాన్యం కొనుగోలు నిర్వహణ సజావుగా జరగడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. గతంలో లారీల,, హమాలీల,గన్నిల సమస్యలు ఒకవైపు, మిల్లర్ల కొరివిల నడుమ అన్నదాతలు ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి మరో వైపు పడరాని ప్లాట్లుపడేవారు. ఇటువంటి సమస్యలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడ ఉత్పన్నం కాకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను మిల్లులకు తరలించే వరకు ప్రత్యేక దృష్టి సారించడంతో ఎక్కడ ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే అందులో ఒక్క కొనుగోలు కేంద్రం మాత్రమే ప్రస్తుతం ముగించాల్సి ఉంది .ఇందులో ఐకెపి ఆధ్వర్యంలో 124, పిఎసిఎస్ ఆధ్వర్యంలో 237, ఎఫ్ పిఒ ఆధ్వర్యంలో 14 కొనుగోలుకేంద్రాలను ప్రారంభిస్తే అందులో కేవలం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ఒకే ఒక కొనుగోలు కేంద్రాన్ని ముగించాల్సి ఉంది. వాస్తవంగా ఇప్పటివరకు జిల్లాలో 40 వేల 975 మంది రైతులు నుంచి 3లక్షల .67వేల,479 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ఖరీదు చేశారు.ఇందుకు గాను 849 కోట్ల 32 లక్షల 99 వేల 40 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు సమాచారం. అదే నల్లగొండ జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారుగా 84,619 మంది రైతుల నుంచి 5.97 లక్షల ధాన్యాన్ని ఖరీదు చేసి రాష్ట్రస్థాయిలోనే రెండో స్థానంలో నిలిచింది ..మార్చి 24న రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ధాన్యాన్ని ఖరీదు చేసిన ప్రభుత్వం రైతుల ఖాతాలో సుమారుగా 1375 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగింది .అదే సూర్యాపేట జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాల ద్వారా 56,536 మంది రైతుల దగ్గర నుంచి సుమారుగా 3..25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి అందుకు సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో తాలూ, తరుగు పేరుతో గతంలోకొంతమంది మిల్లర్లు బస్తకు రెండు కిలలో చొప్పున తూకలో బరువువ్యత్యాసం వచ్చిందని ట్రక్ షిట్లను దిద్దేవారు. వీటిపై ప్రత్యేక దృష్టిసారించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన రైతువారి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసిన తర్వాతనే మిల్లులోకి లారీలువెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డిలు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడంతో ఈ సీజన్ లోఅక్రమార్కుల ఆటలు సాగకుండా పోయాయి. దీంతో రైతులకుకొండంత ఉపశమనం లభించింది. గతంలో కొన్ని మిల్లుల్లో తూకాల పేరుతో శఠగోపం పెట్టి ట్రక్ షిట్లను దిద్ది అన్నదాతలను నిలువునా దోచుకున్న సంఘటనలు సైతం లేకపోలేదు .యాదాద్రి జిల్లాలో ప్రస్తుతం ఎటువంటి ఆందోళనల లు తలెత్తకుండా నిరంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలోకి జిల్లా సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ అధికారులు, జిల్లా సహకార శాఖఅధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ముందస్తు చర్యలు చేపట్టడంతో యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగాయి. గతంలో ఏ మిల్లు వద్దన్న ధాన్యం దిగుమతికి నిరాకరిస్తే పరిష్కరించే నాధుడే కరవు అయ్యేది. ప్రస్తుతం అటువంటి విధానానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పకడ్బందీగా నిరంతరం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ అన్నదాతలకు ఎటువంటి ఆవంతరాలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంతో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగలిగారు.

# నేడు మృగశిర కార్తె ప్రవేశం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఈ సంవత్సరము ఎండలు దంచి కొట్టాయి. ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఎండవేడిమికి జనం అల్లాడిపోయారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. 48 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మే 25న ప్రారంభమైన రోహిణి కార్తె జూన్ 7 తో ముగిసింది. నేడు మృగశిర కార్తె ప్రవేశిస్తుంది. ఎండవేడిమికి ఉక్కిరి బిక్కిరి అయిన జనం మృగశిర కార్తి ప్రవేశంతో చల్లబడుతుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజులపాటు ఉన్న రోహిణి కార్తిలో నాలుగైదు రోజులపాటు వర్షాలు కురిసి వాతావరణము చల్లబడింది. తిరిగి గత నాలుగు రోజులుగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఉక్కపోతతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మృగశిర కార్తె ప్రవేశంతో ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు కురిసి వాతావరణము చల్లబడుతుందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ఆరంభానికి సూచన మృగశిర కార్తె. సూర్య గమనం ఆధారంగా కార్తెలు వస్తాయి. మృగశిర కార్తె ఆరంభం కాగానే వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. మృగశిర కార్తె రోజు చేపలు తింటారు. చేపలు తినడంతో శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయని నమ్ముతారు. హైదరాబాదు లో మృగశిర కార్తె రోజు చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. బత్తిని గౌడ్ కుటుంబం ఈ చేప ప్రసాదాన్ని అందజేస్తారు. శ్వాస కోస రుగ్మతలు ఉన్నవారికి మూలిక ఔషధాలతో నింపిన సజీవ చేపలను అందించే వార్షిక కార్యక్రమం. సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించినప్పుడు మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న గుహలో కొలువైన జంగు భాయ్ ఉత్సవము ఘనంగా నిర్వహిస్తారు. మృగశిర కార్తె రోజు ఏ ఇంట చూసినా చేపల పులుసు, చేప ఫ్రై వాసన గుమగుమలాడుతుంది. మాంసాహారులు తప్పనిసరిగా చేపల పులుసు చేసుకొని తింటారు. మృగశిర కార్తి రోజు చేపలు తినడము ఏళ్ల తరబడి సాంప్రదాయంగా వస్తుంది. ఎండలతో అల్లాడిన జనం మృగశిర కార్తె ప్రవేశంతో తొలకరి జల్లులతో జనం ఉపశమనం పొందుతారు. దేశంలో ఋతుపవనాల రాకను మృగశిర కార్తె ఆహ్వానిస్తుంది. నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వర్షాలు కురవడంతో నేలతల్లి పులకరిస్తుంది. కర్షకులు తొలకరి జల్లులు పడగానే దుక్కి దున్ని పంటలు సాగు చేసేందుకు సమాయత్తమవుతారు. మృగశిర కార్తె రోజు చేపలు తినటానికి పలు కారణాలు ఉన్నాయి. ఋతుపవనాల రాకతో వాతావరణంలో పలు మార్పులు చోటు చేసుకుంటాయి. వేడి, ఉక్క పోత, ఉష్ణోగ్రతలు తగ్గి చుట్టూ ఉన్న వాతావరణం చల్లబడుతుంది. ఈ విధమైన వాతావరణం మానవుల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది. ఈ కాలంలో ఎక్కువగా జలుబు దగ్గు ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు పెరిగే అవకాశం ఉంది. చేపల్లో ఉండే ఒమేగా3, ఫ్యాటీ యాసిడ్ లు, విటమిన్ డి వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చేపల్లో ప్రోటీన్లు విటమిన్స్ ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషణ అందిస్తుంది. ఈ పోషకాలు మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించి సీజనల్ వ్యాధుల నుంచి రక్షి స్తుంది. అందుకే మృగశిర కార్తి రోజు చేపలు తింటారు. అంతేకాకుండా చేపలు తింటే కంటి చూపు కూడా మెరుగవుతుందని చెప్తుంటారు. మృగశిర కార్తె రోజు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు చేప ప్రసాదం నిమిత్తం హైదరాబాద్ వస్తారు. ఈ చేప ప్రసాదాన్ని 170 సంవత్సరాల నుంచి బత్తిని వంశస్థులు ఆస్తమా రోగులకు పంపిణీ చేస్తున్నారు. శివ ప్రసాద్ నిమిత్తం రెండు రోజులు ముందే ప్రజలు హైదరాబాద్ చేరుకుంటారు. నేడు మృగశిర కార్తె ప్రవేశిస్తున్న నేపద్యంలో వానాకాలం వ్యవసాయ పంటల సాగుకు రైతులు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని సిద్ధంగా ఉంచారు. జీలుగ విత్తనాలు చల్లారు. కొద్ది రోజుల్లో ఏపుగా పెరగగానే కలియదున్ని దుక్కులు సిద్ధం చేసి నాట్లు వేస్తారు. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. రుతుపవనాలు కూడా కేరళకు మే నెలాఖరులో వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతము రుతుపవనాలు వెనక్కి తగ్గాయి. తిరిగి రుతుపవనాలు వచ్చే అవకాశాలు ప్రారంభమయ్యాయి. వాతావరణము ఒక్కసారిగా చల్లబడుతుంది. ఇక రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. నాట్లు వేసి కలుపు తీసేంతవరకు రైతులు వ్యవసాయ పనులతో బిజీగా ఉంటారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ఆయా జిల్లాలలో వానాకాలము పంటల సాగు అంచనా ప్రణాళికలను రూపొందించారు. ఎరువులు, విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉంచారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ నెలలో తప్పనిసరిగా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసేందుకు ప్రభుత్వము ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుంది. యాసంగిలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి పైకము ఖాతాల్లో జమ చేసింది. బోనస్ మాత్రము కొంత మొత్తంలో పెండింగ్లో ఉంది. మెట్ట పంటలైన పత్తి, కంది, పెసర, వేరుశనగ పంటలు కూడా సాగు చేసేందుకు రైతులు విత్తనాలను సిద్ధం చేసి పెట్టుకున్నారు.వేసవి సెలవులు అనంతరం విద్యాసంస్థలు కూడా ఈ నెల 12న ప్రారంభం కానున్నాయి.

# ఫౌండేషన్ పేరుతో స్కూల్ లో అదనపు ఫీజు వసూలు.

*...ఆలేరు, జూన్ 7 ప్రభాతవా*

ఆలేరులో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల దోపిడి రోజు రోజుకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. వ్యాపారం ధోరణి లోఉన్న కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆర్థిక దోపిడీకి పాల్పడడంతో పేద, సామాన్యుడికి ప్రైవేటు పాఠశాల విద్య అందని ద్రాక్షగా మారింది. ఇట్టి విషయాన్ని విద్యాశాఖ అధికారులకు పేరెంట్స్ తెలియజేస్తున్నప్పటికీ స్పందించకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకొంటూ యాజమాన్యం విద్యా హక్కు చట్టాన్ని తూట్లు పొడుస్తున్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రవేట్ పాఠశాలలో చదివించాలని ఆకాంక్షను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల నిర్వాహన ఆకర్షణకు అప్పులు చేసి పిల్లలను చదివిస్తున్నారు , విద్యాబోధన పేరుతో పేద అమాయక ప్రజల నుండి ఆర్థిక దోపిడీ చేస్తూ విద్యాశాఖను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువు డిమాండ్ చేస్తున్నారు.

# కాజేసిన బియ్యాన్ని కక్కించేది ఎప్పుడో ?

*భువనగిరి, ప్రభాతవార్త :*

సివిల్‌సప్లై గోదాముల్లో బియ్యాన్ని మింగిన అక్రమార్కుల నుంచి రికవరీ చేసేది ఎలా అని సంబంధిత అధికారులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కంచె చేను మేసిందన్న చందంగా ఆలేరు, భువనగిరి సివిల్‌సప్లై గోదాముల్లో సుమారుగా 20 లక్షల విలువ చేసే రేషన్‌బియ్యాన్ని దారి మళ్ళించిన సంఘటనలపై జిల్లా కలెక్టర్ కన్నెర్ర చేశారు. సంఘటనకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సంబందిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ప్రభుత్వం ఒకవైపు చౌక ధరల పంపిణీ వ్యవస్థపై ప్రత్యేక నిఘా పెట్టినా గోదాముల్లో అధికారుల కళ్ళు కప్పి దర్జాగా రేషన్‌బియ్యాన్ని దారి మళ్ళించిన అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిన అధికారులు విచారణ నివేదికలకే పరిమితమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా యాదాద్రిభువనగిరి జిల్లాలో జిల్లా కలెక్టర్ సివిల్‌సప్లై శాఖ పర్యవేక్షణలో కొనసాగుతున్న ప్రజాపంపిణీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి రేషన్‌బియ్యం సరఫరా కొనసాగిస్తున్నారు. ఇటీవల భువనగిరి, ఆలేరు సివిల్‌సప్లై గోదాముల్లో పనిచేసే ఇంచార్జీలు లక్షలు విలువ చేసే రేషన్‌బియ్యాన్ని దారి మళ్ళించిన వ్యవహారం అధికారుల విచారణలో బట్టబయలైనప్పటికి సంబంధిత సంఘటనకు బాధ్యులైన అధికారులపై రోజులు గడిచిపోతున్నా విచారణ నివేదికకే పరిమితమయ్యారు. ఇదిలా ఉండగా ... జిల్లా పరిధిలో 2023.48 మెట్రిక్ టన్నుల బియ్యం ఎఫ్ఆర్‌కే పది శాతం కింద 343 మెట్రిక్ టన్నులు, ఎఫ్ఆర్‌కే 25 శాతం కింద 287 మెట్రిక్ టన్నులు, పీడీఎస్ కింద 185 మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వ ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఆలేరు, భువనగిరి, చౌటుప్పల్, మోత్కూరు, రామన్నపేట సివిల్‌సప్లై గోదాముల పరిధిలో 773.53 మెట్రిక్‌టన్నుల దొడ్డు బియ్యం నిల్వ ఉన్నట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్న అందుకు సంబంధించిన నిల్వలు సక్రమంగానే ఉన్నాయా ? వాటిలో ఏమైనా దారి మళ్ళించారనే అనుమానాలు తావిస్తున్నాయి. కాగా ... ఇటీవల లక్షలు విలువ చేసే రేషన్‌బియ్యాన్ని గోల్‌మాల్ చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవడానికి జరుగుతున్న జాప్యంపై అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సన్నబియ్యం పంపిణీకు ముందు రేషన్‌షాపుల్లో, సివిల్‌సప్లై గోదాముల్లో నిల్వ ఉన్న దొడ్డుబియ్యంతో పాటు సీజ్ చేసిన రేషన్‌బియ్యాన్ని ప్రభుత్వానికి స్వాధీనం చేసుకునేలా స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయడంతో పాటు ఇటీవల రేషన్‌బియ్యాన్ని గోల్‌మాల్ చేసిన అక్రమార్కులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో నేడు మృగశిర ఆయుర్వేద ఔషధం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము జగిత్యాల ఖి చింత కుంట చెరువు దగ్గర, గత 15 సంవత్సరముల నుండి మృగశిర కార్తె సంధర్భంగా ప్రతి సంవత్సరము మిరుగు మందు మృగశిర ఆయుర్వేద ఔషధం పంపిణీ చేస్తున్నారు.ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుంది ఈ మృగశిర ఆయుర్వేద ఔషధము సేవించిన వారికి శ్వాసకోశ వ్యాధులైన జలుబు, దగ్గు, అస్థమా, ఇసినోఫైలియా మొదలైన అలర్జీ సంభందించిన వ్యాదులను నయం చేస్తూ మరియు రోగ నిరోధంగా ఉపయోగం కలుగుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుందని నిర్వహకులు తేలియజేసారు.ఈ అవకాశాని వినియోగించుకోవాలని ఆలయ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ప్రధాన కార్య దర్శి వడ్లగట్ట శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్ తెలియజేసారు.

# జగిత్యాల పట్టణ (స్లాటర్ హౌస్) పశువదశాల తనిఖీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పట్టణంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు .గోవులను వధించకుండా తనిఖీ నిర్వహించారు పట్టణ మునిసిపాలిటీ వార్డ్ నెంబర్ 13 పరిధిలో కల స్లాటర్ హౌస్ పశువద శాలను జగిత్యాల పట్టణ ఏరియా సహాయ సంచాలకులు డాక్టర్ మదన్ మోహన్ పశువులను వధించటానికి అనుమతి పత్రాలను అందజేశారు.జంతువదశాల ప్రెజర్వేషన్ గవర్నమెంట్ రూల్ 1980 ఎనిమల్ యాక్ట్ 1977 ద్వారా ధ్రువీకరణ అనుమతి పొందిన పశువులను కోస్తున్నారా లేదా అని పటిష్టమైన తనిఖీలు చేపట్టారు ఆవులను గోవధ చేయకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ మునిసిపాలిటీ పర్యవేక్షణ అధికారి డాక్టర్ టి కిరణ్ రెడ్డి డాక్టర్ ఈ రాజకుమార్ డాక్టర్ ఎస్ రాకేష్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి పోలీస్ డిపార్ట్మెంట్ హోంగార్డు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా వైఫల్యంతో టీమేజ్ కంపెనీలో కార్మికుడు మృతి

**నష్టపరిహారం చెల్లించాలని ఫ్యాక్టరీ ముందు బంధువుల ధర్నా**

**జాతీయ రహదారిపై రాస్తారోకో ట్రాఫిక్ కు అంతరాయం**





**కట్టంగూర్, జూన్ 7, ప్రభాతవార్త** భద్రత ప్రమాణాలు పాటించక పోవడం, యాజమైన నిరక్ష్యం కారణంగా కార్మికుడు మృతి చెందిన సంఘటన నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని పామనగుండ్ల శివారులోని టీమేజ్ కంపెనీలో శుక్రవారం జరిగింది. సంఘటనకు సంబంధించి మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మేడి రఘువరన్ (27) గత కొన్నేళ్లుగా టీమేజ్ కంపెనీలో ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. రోజువారీగా శుక్రవారం ఉదయం డ్యూటీ లో చేరాడు. కంపెనీలోని షెడ్డులో వెంటిలేషన్ కొరకు ఏర్పాటు చేసిన రేకులను శుభ్రం చేయాలని మేనేజర్ సూచించడం తో సుమారు 50 అడుగుల ఎత్తు ఉన్న రేకుల షెడ్ పైకి ఎక్కాడు. వెంటిలేషన్ కోసం ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ రేకులు దీర్ఘకాలమవడంతో నాణ్యత లోపించి పలిగి పోయాయి. దీంతో శుభ్రం చేస్తున్న రఘువరన్ ప్రమాదవశాత్తు 50 అడుగుల ఎత్తు నుండి నేలపై పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో చికిత్స నిమిత్తం రఘువరన్ సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించ డంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి తల్లి, భార్య ఉన్నారు. నష్టపరిహారం చెల్లించాలని కంపెనీ ముందు బంధువుల ధర్నా జాతీయ రహదారిపై రాస్తారోకో యాజమాన్యం వైఫల్యం కారణంగా మృతి చెందిన రఘువరన్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరుతూ మృతుడి బంధువులు శనివారం కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు. నష్టపరిహారం చెల్లించేంతవరకు అక్కడనుండి కదిలేది లేదని తెల్చి చెప్పడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని వారించడంతో పోలీసులకు మృతుడి బంధువులకు వాగ్వాదం అయింది దీంతో మృతుడి బంధువులు జాతీయ రహదారిపై సుమారు అరగంట సేపు ధర్నా నిర్వహించడంతో జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి విషయం తెలుసుకున్న నల్గొండ డిఎస్పి శివరాంరెడ్డి, సిఐలు కొండల్ రెడ్డి నాగరాజులు, స్థానిక ఎస్సై రవీందర్ లు కంపెనీ వద్దకు చేరుకొని మృతుడి బంధువులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్ది, ట్రాఫిక్ ని క్రమబద్దీ కరించారు. భద్రత వైఫల్యం వల్లే మృతిటీమేజ్ కంపెనీ యాజమాన్యం నిరక్ష్యం, భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతోనే రఘువరన్ మృతి చెందాడని తోటి కార్మికులు, బంధువులు ఆరోపించారు. సుమారు 50 అడుగుల ఎత్తు ఉన్న షెడ్డు ఎక్కినప్పుడు సేఫ్టీ బెల్టు,రోడ్, హెల్మెట్ ఏర్పాటు చేయలేదని, కాలం చెల్లిన రేకులను శుభ్రపరచడం కోసం అనుభవం లేని రఘువరన్ ను పనికి పురమాయించడం యాజమాన్యం వైఫల్యమే కారణమన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించి ఉంటే కొద్దిపాటి గాయాలతో రఘువరన్ బయటపడేవాడని అంటూ తోటి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# చందంపేట మండలం నల్ల చలమూలకు రోడ్డుకు మోక్షం ఎప్పుడు

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు చందంపేట**

*ప్రభాతవార్త 08 చందంపేట*







తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు

మండలంలోని పెద్ద మూల గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లచెల్లమూల కు రోడ్డు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారు నల చలముల గ్రామపంచాయతీ లో 600 మంది జనాభా నివసిస్తున్నటువంటి గ్రామం గత 70 ఏళ్ల క్రితం నాగార్జునసాగర్ ముంపుకు గురై నల్లచెలమూల ప్రాంతానికి వచ్చి ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకున్నారు 70 ఏళ్ల నుండి రోడ్డు నిర్మాణం లేక రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది గత ప్రభుత్వంలో ఒక కోటి 60 లక్షలతో బీటీ రోడ్డు మంజూరైన ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు ఈ ప్రభుత్వంలోనైనా పనులు ప్రారంభమై రోడ్డు నిర్మాణం చేస్తారని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు ఇది ఇలా ఉండగా 34 ఫీట్ల వెడల్పుతో మట్టి రోడ్డు ఉండగా ప్రస్తుతం 12 ఫీట్ల వరకే రోడ్డు పరిమితమైంది రోడ్డుకి ఇరువైపులా రైతులు భూమిని చదును చేస్తూ రోడ్డుని కూడా దున్ని వ్యవసాయ పొలాలుగా మార్చుకోవడం జరుగుతుంది చదును చేస్తూ రావడంతో రోడ్డు వెడల్పు 12 ఫీట్లకు వచ్చింది దీనితో ఒక బండి పోతే ఎదురుగా వచ్చే బండి ఇలా రోడ్డు నిర్మాణం లేకపోవడంతో రాను రాను ఈ రోడ్డు కూడా పూర్తిగా కనుమరుగాయే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు గత రెండు సంవత్సరాల క్రితం కూడా ఇలాగే జరగడం వల్ల ఎమ్మార్వో కు చందంపేట ఎస్సై గాని గ్రామస్తులు అందరూ ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం జరగడం లేదు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అందుకు ఈసారి అయినా ప్రభుత్వ అధికారులు స్పందించగలరని ప్రజలు కోరుకుంటున్నారు ఈ విషయాన్ని పై దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు

## దేశ సేవ చేయడమే బిజెపి లక్ష్యం

**బిజెపి రాష్ట్ర నాయకులు రూపని లింగస్వామి**



**కట్టంగూర్, జూన్ 7, ప్రభాతవార్త** మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ని ఆదర్శంగా తీసుకొని దేశ సేవ చేయడమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు పని చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు రూపని లింగస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం బిజెపి రాష్ట్ర, జిల్లా పిలుపుమేరకు ఈ రోజు కట్టంగూర్ మండలం కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ మోడీ జీ స్ఫూర్తితో మనమందరం దేశసేవలో మనవంతు కృషి చేయాలని, మోడీ జీ 11 సంవత్సరాల సుపరిపాలన గురించి, ప్రజలకు అందుతున్న వివిధ పథకాల గురించి ప్రతి ఊరిలో వాడవాడలో ప్రజలతో మమేకమై వివరించా లన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, అదేవిధంగా ప్రపంచ యోగా దినోత్సవాన్ని ప్రజలందరితో కలిసి చేయాలని ఈ సమావేశంలో చర్చించారు. అనం తరం కట్టంగూర్ ముత్యాల మ్మ గుడిదగ్గర మొక్కలను నాటారు. ఈ కార్య కమములో జిల్లా నాయకులు పాదూరి వెంకట్ రెడ్డి, కట్టంగూర్ మండల ప్రదానకార్యదర్శి బసవోజు వినోద్ ఉపాధ్యక్షులు పంథుల యాదయ్య, చిలుకల రాములు బూత్ అధ్యక్షులు అనాతుల రాములు అంతటి రాజు పబ్బు వినయ్, అంతటి ఎల్లమ్మ , గుండెబోయిన నరేష్, రామకృష్ణ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బిజెపి పథకాలను ఇంటింటికి వివరించాలి

**రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్**



**డిండి, జూన్ 7, ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ డిండి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు సింకారు సైదా అధ్యక్షతన శనివారం స్థానిక ఈ.జె. గార్డెన్ ఫంక్షన్ హల్ లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలూ నాయక్ విచ్చేసి మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సంవత్సరాల పరిపాలన పై పార్టీ కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తుల కన్నా దేశం గొప్పది అని చెప్పే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీ దేశంలో మరేది లేదన్నారు. దేశభద్రతా, దేశ ప్రజల రక్షణ విషయంలో ప్రధానమంత్రి మోడీ ఎక్కడ రాజీ పడడం లేదని, సర్జికల్ స్ట్రైక్ ఆపరేషన్ సింధూరం లాంటి సంఘటనలు దానికి నిదర్శనం అని బీజేపీ ప్రభుత్వంలోకి అధికారం లోకి వచ్చిన తర్వాత ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశం నేడు ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుందన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత 11వ స్థానంలో ని ఆర్థిక వ్యవస్థను 4వ స్థానం చేర్చిన ఘనత నరేంద్ర మోడీని రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరిగి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏ.టి.కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ళ అంజి యాదవ్, ఎలాకుర్తి జైపాల్, కుంభం రామ కృష్ణ, గాయాల రాఘ వేందర్, మేళ్ల సాయి కుమార్, సాయి గౌడ్, సంతోష్ అమృత్. అంజి, సందీప్, సురేష్, అజ్జు, భాబాస్కర్, రెనయ్య.చింటూ పాల్గొన్నారు.

## చేకూరి గణేష్ కు దళిత రత్న అవార్డు

*చిట్యాల రూరల్, జూన్ 07, ప్రభాతవార్త :*



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు 2025 ను సందర్భంగా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ దళిత రత్నా అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ చేతుల మీదుగా గణేష్ దళిత రత్న అవార్డును అందుకున్నారు. ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం కోసం ఏళ్లగా జరుగుతున్న ఉద్యమంతో పాటు ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమాలలో పాల్గొన్నందుకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. గణేష్ కు దళితరత్న అవార్డు రావడం పట్ల చిట్యాల మండలానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఐఐటి జేఈఈ 2025 లో లక్ష్యా విద్యార్థి ప్రతిభ

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 7:** హాలియాలో లక్ష్య పాఠశాల విద్యార్థి ఎస్. జశ్వంత్ ఎద్ది మున్ని ఇటీవల ప్రకటించిన ఐఐటిజేఈఈ 2025 ఫలితాలలో 1406 ర్యాంకు సాధించాడు. ఇట్టి ఫలితాన్ని సాధించిన విద్యార్థిని లక్ష యజమాన్యం పాఠశాల చైర్మన్ తుమ్ములపల్లి చంద్రశేఖర్ రెడ్డి డైరెక్టర్లు నర్సనేని సతీష్, నాగేంద్ల విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్ సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి ముని నాయక్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరిట హత్యకాండను నిలిపివేయాలి



*కోదాడ, జూన్ 7 ,ప్రభాతవార్త:*

ఆపరేషన్ కగార్ పేరట సాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గనుపుల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల వరుస కాల్పుల మూలంగా చత్తీస్ఘడ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్‌కౌంటర్ చేశారని, ఆది మరవక ముందే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సుధాకర్‌ను దారణంగా కాల్చి చంపారని, ఈ ఘటనను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చర్చలకు తాము సిద్ధమేనని మావోయిస్టులు పదేపదే చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం, చత్తీస్ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవినపెట్టి అమానవీయంగా మావోయిస్టులనుతుడిసి పెట్టేవిధానాన్నిఅనుసరిస్తున్నాయని విమర్శించారు. అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని అంబానీ, ఆదాని వంటి కార్పొరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ కగార్ చేపట్టిందని విమర్శించారు. డ్రోన్ కెమెరాలతో వెతికి మరి చంపడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో టౌన్ కమిటీ సభ్యులు కుక్కడపూ నలిని, దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, జి మరియన్న, నక్క గోపి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*నడిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త:*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 200506 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం పాఠశాలలో నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత పాఠశాలలో కలుసుకొని సమ్మేళనాన్ని చేపట్టారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులు మంచి బోధన చేసిన ఫలితంగా క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగామని పూర్వ విద్యార్థులు అన్నారు. గురువుల ప్రోత్సాహాన్ని, బోధించిన విద్యను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించి గత జ్ఞాపకాలను గుర్తు చేయడము సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, కరుణాకర్ రెడ్డి, రాంబాబు, సుధాకర్, ఎస్ ఎన్ మూర్తి, కాంపాటి కోటయ్య , పూర్వ విద్యార్థులు అలివేలు, అనూష, మమత, సంధ్య, హైమావతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమంలో అన్నప్రసాదం

*మునగాల జూన్ 7 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందాపురం అనాధ వృద్ధాశ్రమంలో మేడ్చల్ డిసిపి నంద్యాల. కోటిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముకుందాపురం ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ డిసిపి గా కోటిరెడ్డి ఉద్యోగ బాధ్యతల్లో నిత్యం ప్రజా సమస్యల పైన ప్రజలతో మమేకమై సేవలు అందిస్తున్నారన్నారు.వారిజన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న సమయంలో వృద్ధులకు తమ వంతుగా సహకారం అందించే విధంగా అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని మాధవరం, ముకుందాపురం గ్రామాల్లో యువజన సంఘం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీంతోపాటు ఎన్ కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిరుపేదలకు ఆర్థిక సహాయం తో పాటు భరోసా గా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం



*కోదాడ, జూన్ 7, ప్రభాతవార్త:*

త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మోలానా అబ్దుల్ రషాది అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు. బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం భక్తి భావాన్ని విశ్వాసాన్ని త్యాగ భావనలను సమాజానికి ప్రబోధిస్తుందన్నారు. ఈ పండుగ రోజున అల్లాకు ఇష్టమైన ఆచారం ఖుర్బానీ ఇవ్వడం అన్నారు. పండుగలోని పరమార్థం జంతువులను బలివ్వడమే కాదని, హృదయంలోని స్వార్థం అహంకారం భౌతిక ఆసక్తులను త్యాగం చేసి అల్లాకు దగ్గరవడమే అన్నారు. స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపాదనలో కొంత త్యాగం చేసి పేదల ఆకలి తీర్చడం మానవత్వాన్ని వెలుగులోకి తేవడమే అన్నారు. సామూహిక ప్రార్థన అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని సోదర భావాలు వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు బక్రీద్ సందర్భంగా పలు రాజకీయ పక్షాల నాయకులు ఈదుగా వద్ద ముస్లిం సోదరులకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సాలార్జంగ్ పేట 9వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ మదర్ సాహెబ్ సామూహిక ప్రార్థనల ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు షేక్ మదర్ సాహెబ్, షమ్మీ,ఖాజా, బాగ్దాద్, బాజాన్, అలీ భాయ్, ముస్తఫా, మజహార్, సాదిక్, తది తరులు పాల్గొన్నారు.





## మండలంలో ఘనంగా బక్రీద్

*నడిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త:*

నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో శనివారము బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. బక్రీదు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రార్థనలు చేశారు. మత పెద్దలు బక్రీదు పండుగ ప్రాధాన్యతను తెలియజేశారు. త్యాగాలకు దానధర్మాలకు ప్రతీక బక్రీద్ అన్నారు. మండలంలోని బృందావనపురం, రామాపురం, తెల్లబెల్లి, రామచంద్రాపురం, సిరిపురం, వల్లపురం తదితర గ్రామాలలో బక్రీదు పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

## పంటల సమగ్ర యాజమాన్యంపై అవగాహన



*నడిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త:*

నడిగూడెం రైతువేదిక లో శనివారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ , కెవికె, గడ్డిపల్లి వారి ఆధ్వ ర్యంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐ సి ఏ ఆర్ 11 ఆర్.ఆర్ రాజేంద్రనగర్, హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డా.సతీష్ చౌహాన్ కేవీకే శాస్త్రవేత్తలు సీ . హెచ్.నరేష్, సుగంధి మాట్లాడుతూ రైతులకు వరి, పత్తి, మిరప, పెసర పంటల సమగ్ర యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ప్రాము ఖ్యతను వివరించారు. సేంద్రియ వ్యవసాయ విధానాలు, సమగ్ర ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. పశుగ్రాసంలోని రకాలు, పాల ఉత్పత్తి పెరగడానికి సూచనలు, చేపలు, కోళ్ల పెంపకం గురించి వివరించారు. నానో యూరి యా, డీఏపీ వాడకం డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు డి.యల్లయ్య, వ్యవసాయ అధికారి దేవప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు పిచ్చయ్య, రేణుక ఉపేందర్ ఇఫ్కో సంస్థ ప్రతినిధి, అభ్యుదయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

*మునగాల జూన్ 7 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు. గణపవరం, మాధవరం, బారాకత్ గూడెం, ఆకుపాముల తిమ్మారెడ్డిగూడెం, ముకుందాపురం, నేలమర్రి తదితర గ్రామాల్లో బక్రీద్ పండుగ చేశారు. త్యాగం భక్తి విశ్వాసాలకు ప్రతీకైన బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు విశిష్టతతో జరుపుకున్నారు. ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం ,కరుణ, ఐక్యత అలవర్చుకోవాలని ఒకరికొకరు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగ ఉపాధ్యక్షులుగా ఎన్నిక

*కోదాడ, ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నిర్వహించిన ఎన్నికలలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఇమ్మడి అనంత చక్రవర్తి , బెలిదే భరత్ కుమార్ లు ఎన్నికైనట్లు శనివారం తెలిపారు. ఆర్యవైశ్య సంఘ అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మహాసభ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేస్తూ , ఇతర సామాజిక వర్గాలకు సైతం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, యువజన విభాగ అధ్యక్షులు బొమ్మిడి అశోక్, కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ వైశ్య ప్రముఖులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులచే ఉత్తమ బోధన

*అనంతగిరి జూన్ 07 ప్రభాత వార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. కొత్తగూడెం గ్రామంలోశనివారం బడిబాట ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించా రు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో గరిష్ట సంఖ్యలో చేరే విధంగా ప్రభుత్వం ఎన్నో గొప్ప కార్యక్రమాలను రూపొందించిందనిఅత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాల తో పాటుగా నాణ్యమైన రెండు జతల యూనిఫామ్ లు అందించి ప్యూరిఫైడ్ వాటర్ తో



కూడిన రాగి జావ పౌష్టికారంతో కూడిన మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు సద్వినియోగ పరుచుకుని విద్యార్థినీ విద్యార్థులను అత్యంత ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# దేశంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుంది

**రామన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త:**

నేడు ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న స్పష్టం చేశారు. శనివారం నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన గుర్తు చేస్తూ మండల కార్యకర్తల సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు బంద మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రభుత్వంలో చిన్న మచ్చ లేకుండా ప్రజలకి మంచి పాలనని అందిస్తూ నరేంద్ర మోడీ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అలాగే ఈ రోజు చూసుకున్నట్లయితే గ్రామపంచాయతీలో గాని భారతదేశంలో ఎక్కడ చూసిన ప్రతి పేద ప్రజలకు ప్రతి గడపగడపకు అభివృద్ధి ఫలాలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమని, భారతదేశం విశ్వ గురువుగా ఎదుగుతుందని తెలిపారు. నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని తీర్చి దిద్దిన ఘనత కూడా నరేంద్ర మోడీకే దక్కుతుందని, మనం ప్రపంచ దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం నుంచి ఎగుమతి చేసే విధంగా భారతదేశాన్ని తయారు చేసినటువంటి ఘనత నరేంద్ర మోడీ వైపు ఈరోజు ప్రపంచ దేశాలు మొత్తం భారత్ వైపు చూస్తున్నాయి అంటే మనం సాధించిన అభివృద్ధి దీనికి కారణమని అన్నారు.అతి త్వరలో భారత్ విశ్వ గురువుగా అవతరించబోతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్ ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య



,మండల ప్రధాన కార్యదర్శులు జంగిల్ సత్యనారాయణ ,బెజ్జంకి శివకుమార్ ,మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజని, బట్టే రమేష్, కార్యదర్శులు గన్నేబోయిన మధు, బత్క నరేష్ ,బిజెపి సీనియర్ నాయకులు మద్దెలపూరి ఐలయ్య, గోపగోని అశోక్ గౌడ్, బెల్లి లింగస్వామి, రాములు ,భైరబోయిన రమేష్, శక్తి కేంద్ర ఇన్చార్జీలు జల్ల లక్ష్మీనారాయణ,మచ్చ మహేష్, బత్తుల మల్లేష్ ,పందుగ అశోక్, ఏనూతుల సురేష్, బూతు అధ్యక్షులు బోయపల్లి ప్రవీణ్, కైరం కొండ సంతోష్ ,పుట్ట బత్తుల వెంకటేష్ ,బండమీది సుధాకర్, నరేష్ ,తిరుపాల అశోక్ ,ఐలాపురం అశోక్ ,నల్లబోతు మధు ,మల్లేశం, శ్రీనివాస్ ,శివ గౌడ్ ,అశోక్ ,గణేష్ ,నరేష్, వెండి సత్యనారాయణ, వెంకటేష్ ,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## కొండపైన ఆలయ ఈవో ఆకస్మిక సందర్శనలు

**. భువనగిరి జూన్ 7 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ఈవో వెంకట్రావు ఆకస్మిక సందర్శనలు చేస్తూ భక్తుల నుండి అధికారులు, జర్నలిస్టుల నుండి సలహాలు సూచనలు తీసుకొని తలెత్తుతున్న భక్తుల ఇబ్బందుల పరిష్కారం కోసం వెంటనే నిర్ణయాలు తీసుకుంటున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో కొండపైన పలుచోట్ల శనివారం ఆలయ ఈవో, ఐఏఎస్ అధికారి వెంకట్రావు ఆకస్మిక సందర్శనలు చేశారు. దేవస్థాన మాడవీధులు, క్యూలైన్లను ఆయన పరిశీలించారు. భక్తులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బక్తుల సమస్యలను ఆలయ ఈవో శ్రద్ధగా విన్నారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. దేవస్థానం మాడవీధులలో, భక్తులు అధికంగా ఉన్నచోట్ల, క్యూ లైన్ లలో కూల్ వాటర్, మజ్జిగ పంపిణీ ఏర్పాట్లు చేయించారు. భక్తులు తమ అమూల్య



సలహాలు, సూచనలు, ఫిర్యాదులు అందజేసేందుకు భక్తులకు అందుబాటులో ప్రధాన కార్యాలయము, ఆలయము, రిసెప్షన్, ప్రసాద విక్రయము పలుచోట్ల ప్రత్యేక బాక్సులను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా కొండ ఎక్కి దిగేంతవరకు భక్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈవో నిర్ణయాలు తీసుకొని వెంటనే అమలు చేయడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రసాద విక్రయ, తయారీ శాలలో పూర్తయిన విచారణ

**.. భువనగిరి, జూన్ 7 ప్రభాతవార్త:**

గత నెల 28వ తేదీన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలోని ప్రసాద తయారీ కేంద్రం లో జరిగిన చింతపండు చోరీ విషయంలో సమగ్ర విచారణ ఐదుగురు సభ్యుల కమిటీ పూర్తి చేశారు. అట్టి నివేదికను పాలయ్యా ఈవో ఐఏఎస్ అధికారి వెంకట్రావుకు అందజేశారు. మూడు రోజులపాటు ఫైవ్ మెన్ కమిటీ పూర్తిస్థాయి విచారణ చేశారు. ఆలయ ఈవో ఆదేశాలతో ఐదుగురు సభ్యుల బృందం ప్రసాద విక్రయ తయారీ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా డీఈవో దోర్బల భాస్కర శర్మ, ఏఈఓ నవీన్, ఎస్పీఎఫ్ సిఐ శేషగిరిరావు, సూపరిండెంట్ నరేష్ అకౌంటు సెక్షన్ నరేష్ ఐదుగురు సభ్యుల బృందం విచారణ సభ్యులుగా ఉన్నారు. పంపిణీ జరిగిన వివిధ రకాల ముడి సరుకులు, వాడిన సరుకులు, ప్రస్తుతం ఉన్న నిల్వ వివరాలను పరిశీలించి, లెక్కించారు. షో కాజు నోటీసులు అందుకున్న వారిని, వంటస్వాములు ఇతర ఉద్యోగులను ప్రశ్నించి పలు వివరాలు సేకరించారు. కాగా యాదగిరిగుట్ట పోలీసులు యాదగిరిగుట్టపై చింతపండు చోరీ సంఘటనపై మాట్లాడుతూ ఇప్పటివరకు ఇద్దరినీ అరెస్టు చేసి స్టేషన్ బెయిలు ఇచ్చినట్లు, మరిన్ని ఆధారాలతో విచారణ ముందుకు పొందుకు సాగుతుందని ఇద్దరిపై కేసు నమోదు తోనే పూర్తి కాలేదని పూర్తి సమాచారం కోసం మరింత సమయం పడుతుందని పోలీసులు చెప్పారు.

## చింతపండు చోరీతో వేగంగా దిద్దుబాటు చర్యలు

**భువనగిరి, జూన్ 7 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలోని ప్రసాదం తయారీ విభాగం నుండి ఇటీవల చింతపండు చోరీ జరగడంతో ఆలయ ఈవో వెంకట్రావు దిద్దుబాటు చర్యలు, సంఘటనలు పునరావృతం కాకుండా నిర్ణయాలు వేగంగా తీసుకున్నారు. అందులో భాగంగా ఈ నెల 1వ, తేదీన పలు విభాగాలను ఆకస్మికంగా సందర్శించారు. నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులను, అసంతృప్తికరంగా పరిస్థితులు ఉన్న చోట వెంటనే చర్యలను చేపట్టారు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా పలు విభాగాలలో ఉద్యోగులను భారీగా బదిలీలు చేసారు. ముఖ్యంగా ప్రసాదాల తయారీ, గోదాము లలో పనిచేస్తున్న అన్ని స్థాయి ఉద్యోగులను ఇతర విభాగాలులకు బదిలీ చేసి, ఇతర విభాగాల నుండి ప్రసాదాల గోదాంకు ఉద్యోగులను బదిలీ చేశారు. ఇలా నలుగురు ఏఈఓ లను వాళ్ళతో పాటు, మొత్తం 12 మంది ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీలు చేపట్టి ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కాలంలో యాదగిరిగుట్ట దేవస్థానంలో ఇంత భారీగా అంతర్గత బదిలీలు చేపట్టడం ఇదే మొదటిసారి. కాగా ఇంతకుముందు ఆలయ ఈవో వెంకట్రావు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులతో ప్రత్యేకంగా సమావేశమై యాదగిరిగుట్ట పైన గోశాల కొండ కింద, వివిధ చోట్ల ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకుని చేపట్టాల్సిన కార్యక్రమాలను అడిగి తెలుసుకుని సలహాలను సూచనలను తీసుకున్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి


**పిఎసిఎస్ అధ్యక్షులు నోముల పరమేశ్వర్ రెడ్డి**

**భువనగిరి రూరల్ జూన్ 07 ప్రభాతవార్త**



:భువనగిరి మండలం అనాజిపురం గ్రామ పరిధిలోని గోదాంలో శనివారం భువనగిరి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు నోముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.ఎరువులు, విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కేతావత్ మహేందర్ నాయక్, సంఘ డైరెక్టర్లు మీసాల మల్లేష్, గుమ్మడి సురేందర్ రెడ్డి, బెల్లంకొండ సురేష్, తుమ్మేటి శ్రీశైలం, ఎదునూరి మల్లేష్, రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## తల పరమేశ్వరి తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న కుంభం దంపతులు

**వలిగొండ జూన్ 7 ప్రభాతవార్త:**



వలిగొండ మండల కేంద్రంలో శీతల పరమేశ్వరి( బొడ్రాయి) ప్రతిష్ట తృతీయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం శీతల పరమేశ్వరికి పంచామృత అభిషేక కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శీతల పరమేశ్వరికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అదేవిధంగా గ్రామ ఆడపడుచులు అంత పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, మహిళలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం అధ్యక్షులుగా నోముల స్వామి

**రామన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త**



బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా నీర్నెముల గ్రామానికి చెందిన నోముల స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం గ్రామస్తుల, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నిక జరగగా ఉపాధ్యక్షుడిగా చిప్పలపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల శివకుమార్, సహాయ కార్యదర్శి ముత్యాల సాయిలు, చిప్పలపల్లి అంజయ్య, నోముల మల్లేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నోముల స్వామి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో , అలాగే అంబేద్కర్ ఆశయ సాధనకు బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం కృషి చేస్తూనే ఉన్నామని, ఇందుకు గాను గ్రామ ప్రజలు, యువజన సంఘం సభ్యులు సహకరించాలని కోరారు. తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య:

**ఆత్మకూరు (ఎం),జూన్ 7 ప్రభాతవార్త:**

ప్రభుత్వం పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు కట్ట రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కూరెళ్ళ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు కూరెళ్ళ గ్రామంలో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలోనే కల్పిస్తున్న వసతులను వివరించి, కొత్తగా అడ్మిషన్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోనిక, ఆనంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు మాత్రమే ఇవ్వాలి

చండూరు,7జూన్.(ప్రభాతవార్త):

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అనర్హులను తొలగించి,అర్హులకు మాత్రమే ఇవ్వాలని భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు.చండూరు మున్సిపల్,మండలశాఖల ఆధ్వర్యంలో స్థానిక శీలాఅనసూయ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన చండూరు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్‌గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన పేద ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులు వారి ఇష్టారీతిగా అనర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.లిస్టులను రీవెరిఫై చేసి పేదప్రజలకు న్యాయం చేయాలని,లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో బిజెపి నాయకులు గత 11సంవత్సరాలుగా నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేసేవరకు వదిలేప్రసక్తి లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్,రాష్ట్ర ఓబీసీమోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి,భూతరాజు శ్రీహరి,జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు,పార్టీ ప్రధాన కార్యదర్శులు



వడనబోయిన శ్రీను, భూతరాజు స్వామి,సోమశంకర్,ఆవుల అశోక్ యాదవ్,పార్టీ ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, జెట్టి యాదయ్య,నలపరాజు యాదగిరి,చెనగాని శేఖర్,పల్లెగోని చంద్రమౌళి,పార్టీ కార్యదర్శి దాసరి శంకర్,ఇరిగి శివ,బూతరాజు వేణు,కోశాధికారి మంచుకొండ సాగర్,నల్ల శ్రీను, కార్యవర్గ సభ్యులు మర్ల రమేష్,గుండెల యాదగిరి,దాసరి సైదులు,రామరాజు,బూత్ అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం,చెరుపల్లి కృష్ణ,గన్నవరం నాగరాజు,పున్నా అరుణోదయ, నలపరాజు సత్తయ్య,నిమ్మల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## నగేష్ ఆశయ సాధనకోసం కృషి చేయాలి

గట్టుప్పల్,7జూన్.(ప్రభాతవార్త):



సిపిఎం పార్టీ కార్యకర్తలు నగేష్ ఆశయాల సాధనకోసం కృషి చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని నగేష్ నివాసంలో నిర్వహించిన సంతాపసభలో ఆయన నగేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగేష్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని,కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు ఆదర్శప్రాయమని అన్నారు.నగేష్ భవననిర్మాణ కార్మికులు,హమాలీలు,టైలండ్డై యూనియన్ కార్యకర్తల సమస్యలపై అండగా నిలిచారని, గ్రామపంచాయతీ వర్కర్లు సహా అనేక రంగాల్లోని కార్మికుల హక్కుల సాధనకోసం ఆయన పలు ఉద్యమాలు నిర్వహించారని అన్నారు.గత 15ఏళ్లుగా సిపిఎం సభ్యుడిగా సేవలందించిన నగేష్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలద్వారా ప్రశ్నించావారని పేర్కొన్నారు.నగేష్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ,మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,ఎండి రబ్బాని,అచ్చిన శ్రీనివాస్, పగిళ్ల శ్రీనివాస్,ఖమ్మం రాములు,హమాలీ సంఘం నాయకులు దుబ్బాక శంకర్,బొబ్బల చంద్రయ్య,నగేష్ కుటుంబ సభ్యులు పార్వతమ్మ, కకునూరు రాము,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో బక్రీద్ వేడుకలు

కొండమల్లేపల్లి,7జూన్.(ప్రభాతవార్త):

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడపల్లి గ్రామంతోపాటు,కొండమల్లేపల్లి పట్టణంలోని ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్దలతో బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రవక్త ఇబ్రహీం,ఆయన కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.అనంతరం ముస్లీం సోదరులు మజీద్ చేరుకుని అక్కడినుండి తక్బీర్ చేసుకుంటూ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర కళాశాలవద్ద ఉన్న ఈద్గాను చేరుకున్నారు.మౌలానా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఎండి నజీర్ మౌలానా ఖాస్మీ మాట్లాడుతూ ఇబ్రహీం ప్రవక్త స్ఫూర్తితో ముస్లీం సోదరులు దైవ మార్గంలో పయనిస్తూ,బక్రీద్‌రోజు నమాజ్ అనంతరం ఖుర్బానీ ఇస్తారని, ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది హజ్ యాత్రికులు బక్రీద్‌రోజు మక్కాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని అన్నారు.ఈ సందర్భంగా బక్రీద్ పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ప్రత్యేక నమాజ్ నిర్వహించి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకుని



ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.వందల సంఖ్యలో ముస్లీం సోదరులు ఈద్గాకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ అజ్మీర రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు.బక్రీద్ పండుగ సందర్భంగా వివిధ ముస్లీం మస్జీద్‌ల ఇమామ్‌లు,కమిటీ సభ్యులు,ఈద్గా కమిటీ సభ్యులు,పట్టణ ముస్లింలతోపాటు పరిసర ప్రాంత గ్రామాల ముస్లీం సోదరులు ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

చింతపల్లి,7జూన్.(ప్రభాతవార్త):

గ్రామాలలో భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకు



కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. 11సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై,అభివృద్ధిపై గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి బూత్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,నాయకులు శివర్ల రమేష్,కుకడపు రామకృష్ణ,ఎగిరిశెట్టి అనిత,వెన్నం శేఖర్,గొడుగు శ్రీనివాస్,బొడ్డు మహేష్,గజ్జె అభినవ్,మోర వెంకటరమణ,మల్లేష్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

చింతపల్లి,7జూన్.(ప్రభాతవార్త):



మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాలలో శనివారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గాతోపాటు మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్, వింజమూరు,కుర్మేడు,వెంకటంపేట గ్రామాలలోని ఈద్గాలవద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు,అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

చింతపల్లి,7జూన్.(ప్రభాతవార్త):



మాల్ వెంకటేశ్వరనగర్ చెక్‌పోస్ట్ వద్ద శనివారం తెల్లవారుజామున మల్లేపల్లివైపునుండి హైద్రాబాద్‌వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేయగా, డిసిఎం వాహనంలో అక్రమంగా 9ఆవులు, 9లేగదూడలను ఒకదాని ఒకటి వేసి హింసిస్తూ తరలిస్తుండగా, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.స్వాధీనం చేసుకున్న గోవులను శ్రీకృష్ణ గోకులం చింతపల్లి గోశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మునుగోడు వార్త

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



మునుగోడు జూన్ 07 ప్రభాత వార్త

మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన సత్తు రాములు ముదిరాజ్ (55) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ శనివారం మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి తన వంతుగా రూ.20,000/ ఆర్థిక సహాయం పంపించగాఇట్టి నగదును వారి కుటుంబ సభ్యులకు ముదిరాజ్ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు జెట్టి గణేష్ ముదిరాజ్, సంఘం మండల అధ్యక్షులు సుర శంకర్ ముదిరాజ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పందుగ అశోక్ ముదిరాజ్ , చీకటిమామిడి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భయ్యా శంకర్ ముదిరాజ్,సుర ఆంజనేయులు ముదిరాజ్,సత్తు చంద్రయ్య ముదిరాజ్. సత్తు అంజయ్య ముదిరాజ్, వనం సత్తయ్య ముదిరాజ్ ,వనం వెంకన్న ముదిరాజ్, పులకరం ఆంజనేయులు ముదిరాజ్,పులకర నరసింహ ముదిరాజ్,సత్తు లింగస్వామి ముదిరాజ్. పులకర శ్రీరాములు ముదిరాజ్ మరియు గ్రామ ముదిరాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ ప్రార్థనలు

మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త



స్థానిక మసీద్ ప్రాంగణంలో, ఈద్గా ప్రాంగణంలో, మండలంలోని అన్ని గ్రామాలలో గల మసీదులలో శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా భక్తి శ్రద్దలతో ప్రార్థన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అన్నదానములు, స్వీట్లు, పండ్లు, పాయసములు, పేద కుటుంబాలకు అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో బక్రీద్ పండుగను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఖాజా అజ్గర్ అలీ,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,మహ్మద్ మోషన్‌బాబా,మహ్మద్ అబ్దుల్ సుభానీ,షేక్ అబ్దుల్ రహమాన్,రషీద్,మోసిన్,జాన్‌మియా,ఇమామ్,నాగుల్ మీరా,అబ్దుల్ కరీం,అజర్‌వల్లీ,దస్తగిరితోపాటు భారీసంఖ్యలో ముస్లిం కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.


## రేవూరు, మేళ్లచెరువులలో బడిబాట

మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త

మండలంలోని రేవూరు గ్రామంలో శనివారం రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారధ్యంలో బడిబాట కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు, నాణ్యమైన విద్య, భోజన పథకము, రాయితీలు వివరించి తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించమని ప్రతి ఇంటిలో కోరారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రాములునాయక్, ఉపాధ్యాయులు గంధం రంగారావు,కొట్టె రవీంద్రరావు,పిన్ని మధు,బొగ్గారపు మదన్‌మోహన్‌గుప్త,అర్వపల్లి హనుమంతరావు,ఉయ్యాల నాగేశ్వరరావు,ఎం.భాస్కర్‌రావు,బాలాజీ,పి.శ్రీనివాసరావు,కె.చంద్రశేఖర్‌రావు,సిహెచ్.ఉపేందర్,షేక్ రహనా,ఇవి.అరుణకుమారితోపాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు. మేళ్లచెరువులో ప్రాథమిక పాఠశాల సారధ్యంలో బడిబాట కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులకు నాణ్యమైన విద్య గురించి, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఇంకా అనేక సౌకర్యాలనువివరించి తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించమని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారి కాకమాను వెంకటరెడ్డి,ప్రధానోపాధ్యాయులు వేనేపల్లి నర్సింహారావు,ఉపాధ్యాయులు నాయని నాగేశ్వరరావు,ఒరుగంటి వాసవి,ధరావత్ శృతితోపాటు గ్రామ పెద్దలు,పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రేమ,దయ వంటి గుణాలకు ప్రతీక బక్రీద్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 7*



ప్రేమ దయ వంటి గుణాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగ అందరి జీవితాలకు శుభం చేకూర్చే విధంగా ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం.శనివారం బక్రీద్ సందర్భంగా మండల పార్టీ ముఖ్యనాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్వతమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 7*



మండలంలోని చెరువుగట్టు గ్రామం గుమ్మల్లబావి లో బండమీది పార్వతమ్మ అకాల మరణం చెందారు.మాజి ఎంపిటిసి మేకల రాజిరెడ్డి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పరామర్శించిన వారిలో కమ్మంపాటి వెంకటయ్య,బాలం బిక్షం, దొడ్డి నర్సింహ, గౌరీదేవి నర్సింహ, దాసోజు హరిశంకర్, దాసోజు హరీష్, జంగయ్య, బండమీది లింగస్వామి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## పార్వతమ్మకు నివాళులు అర్పించిన రేగట్టె

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 7*



మండలంలోని గుమ్మలబావి గ్రామానికి చెందిన బండమీది పార్వతమ్మ అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి.శనివారం ఆయన పార్వతమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట రేగట్టే రాజశేఖర్ రెడ్డి,మల్గ శంకర్,గంట శేఖర్, రేగట్టే నర్సింహ రెడ్డి, జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మల్లికార్జున్ రెడ్డి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 7*



చెర్వుగట్టు అవాస గ్రామం గుమ్మాలబావికి చెందిన బండమిది పార్వతమ్మ అకాల మరణం చెందారు,నల్లగొండ జిల్లా గ్రందాలయ సంస్థ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఆయన వెంట నాయకులు రేగట్టే మహేందర్ రెడ్డి , చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ ,మాజీ ఉప సర్పంచ్ లు దొనాలా శంకర్ రెడ్డి, పెద్దిరెడ్డి నారాయణ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉరుమడ్లకు కేటీఆర్ రాక

*చిట్యాల రూరల్, జూన్ 07, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ( కేటీఆర్) రానున్నట్లు దేవాలయం నిర్మాణ దాతలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలు తెలిపారు.

## ఉరుమడ్లలో వైభవంగా మూడో రోజు మహా కుంభాభిషేక పూజలు

*చిట్యాల రూరల్, జూన్ 07, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీ పార్వతి సమేత రామ లింగేశ్వరస్వామి ఆలయంలో మహాకుంభాభిషేక మహోత్సవంలో భాగంగా శనివారం మూడోరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు వైభవంగా కొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో వేదపండితులు మండప పూజ, వేద పారాయణం, మూలమంత్ర జప హోమం, ప్రదోషపూజ, సహస్ర కుంకుమార్చన, నీరాజన మంత్ర పుష్పం, చతుర్వేద స్వస్తి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, యువతులు బొడ్రాయికి భక్తి శ్రద్ధలతో జలాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు కంచర్ల కృష్ణారెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి దంపతులు ఆలయ పురోహితుడు క్రిష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పెద్దగోని సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి గౌడ్, రావుల శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీని బలోపేతం చేయాలి!!

**చిట్యాల మండల ప్రభారి గోలి ప్రభాకర్**



**చిట్యాల రూరల్, జూన్ 07, ప్రభాతవార్త :** బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఆ పార్టీ చిట్యాల మండల ప్రభారి గోలి ప్రభాకర్ అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శనివారం ఆపార్టీ మండల అధ్యక్షుడు పీకె వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల స్థాయిలో సంకల్ప సభ, శక్తి కేంద్ర స్థాయి రచ్చబండలు, సాహిత్య, యోగా శిక్షణ శిభిరాలను, మొక్కలు నాటే కార్యక్రమాలను గ్రామాలలోని బూత్ స్థాయిలలో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆపార్టీ మండల ప్రధానకార్యదర్శి గరిషె నరేష్, ఉపాధ్యక్షులు గుంటోజు నాగాచారి, ఆకుల వెంకన్న, నాయకులు ఉయ్యాల లింగస్వామి, వరికుప్పల నర్సింహ్మా, సత్యనారాయణ, సాగర్ల వెంకటేష్, గంట మల్లేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఐ శివతేజ

*ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 7*



ఈరోజు కేతేపల్లి మండలం కొప్పోల్ గ్రామం లో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి విచ్చేసి అభినందించిన కేతపల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్ శివతేజ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్న పిఈటి బంటు రవినీ అభినందిస్తూ విద్యార్థులు వాలీబాల్ క్రీడలో చాలా మెరుగు అయ్యారు అని, ఇలాగే బాగా ఆడుతూ రాష్ట్ర స్థాయి లో రాణించి కొప్పోల్ గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు, విద్యార్థులకు తన వంతు సహాయం గా 5000 రూపాయలు ఇస్తూ కావాల్సిన క్రీడా సామగ్రి కి ఉపయోగించుకోవాలని తెలియజేశారు, పాఠశాలపిఈ టి కొచ్ బంటు రవి వివరిస్తూ వేసవి శిక్షణా శిబిరం లో విద్యార్థుల కు జాతీయ జట్టుకు నాయకత్వం వహించిన బొల్లేపల్లి వాసి ఐశ్వర్య చే వాలీబాల్స్ ఆటలో మెలుకువలు నేర్పించినట్టు తెలిపారు,ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కప్పల సైదులు, ఉపాధ్యాయులు రఘువీర్, శ్రీధర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, గ్రామస్తులు కప్పల నాగయ్య, బచ్చలకూరి అనిల్, గుండాల లింగస్వామి, జటంగి నవీన్, బచ్చలకూరి భాస్కర్, కుంభం వెంకటేష్, ఆలకుంట్ల గోపి, గుండాల మురళీలు తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీక

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నకిరేకల్ .ప్రభాతవార్త .జూన్ 7** శనివారం నాడు నకిరేకల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు బక్రీద్ పండుగ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రతేక్య ప్రార్థనల కార్యక్రమంలో పాల్గొన్ని శుభాకాంక్షలు తెలియజేసిన.,ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ :భక్తి, త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండగ అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ కల్లుగీత పారిశ్రామిక చైర్మన్ వెంకన్న గౌడ్ లక్ష్మీనారాయణ రాచకొండ సునీల్ గౌడ్ లింగాల వెంకన్న సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి గాజుల సుకన్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 7*

బక్రీద్ పండుగ సందర్భంగా మండల మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ నార్కెట్‌పల్లి పట్టణంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో సర్వర్ అలీ ,మథిన్, పాషా,కలిములు, రఫీ బాయ్, జానీ బాయ్, జాన్ తదితరులు పాల్గొన్నారు .

# త్యాగాలకు ప్రతీక బక్రీద్

రాష్ట్ర రోడ్లు, భవనాలు,
సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ. ప్రభాతవార్త .జూన్ 07** బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్, రంజాన్ పండుగలను ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకొంటారని , ఈ రెండు పండుగలు త్యాగాలకు ప్రతీకగా నిర్వహించుకోవడం మనం చూస్తున్నా మని అన్నారు. బక్రీద్ సందర్భంగా అందరూ బాగుండాలని ఆయన అల్లాను ప్రార్థించారు. దేశంలోని పరిణామాలను గమనిస్తూ మతసామరస్యం పాటిస్తూ సెక్యులర్ భావాన్ని కాపాడుకుంటూ రాష్ట్ర ,జిల్లా ప్రజలు ముందుకు వెళ్లాలన్నారు. తాము ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికై మొదటినుండి కృషి చేస్తున్నామని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొట్లాడి కల్పించడం జరిగిందని, ఇప్పటికీ అది కొనసాగుతున్నదని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని, వారి సొంత కాళ్లపై వారు నిలబడే విధంగా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోవడంతో పాటు, వ్యాపార రంగంలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అంతేకాక పేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టామని, ఏ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ,మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గాను దశలవారీగా, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి పేదవాడికి అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. నల్గొండ పట్టణంలో 34 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా దీనిని ప్రారంభించు కోబోతున్నామని, ఈ కేంద్రం ద్వారా మహిళలు టైలరింగ్ తో పాటు, ఎంబ్రాయిడరీ తదితర అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, మహిళలు, పేద వారు సొంతంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ హరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మత పెద్ద హాఫీసుద్దీన్, తదితరులు ఉన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు,
సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించిన మంత్రినూతనంగా నిర్మించిన పుట్ట మండపం ప్రారంభం



**నల్లగొండ .(కనగల్) ప్రభాతవార్త. జూన్ 7** ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రార్థించారు .శనివారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం, ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి పుట్ట మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...నల్గొండ జిల్లా ప్రజలు ఎల్లప్పుడు సుఖః శాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ,ప్రజలు అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు పొంది ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి దేవాలయ అభివృద్ధితో పాటు, ధర్వేశిపురం, కనగల్లు అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు .ధర్వేశిపురం లో ప్రత్యేకించి సిసి రోడ్ల నిర్మాణం, సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్, ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు .ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు నల్గొండ తో పాటు, చుట్టుపక్కల జిల్లాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో వస్తున్నారని, భక్తులకు ఎలాంటిఅసౌకర్యం కలగకుండా దశలవారిగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం డిమాండ్

భూ భారతి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి





**నల్గొండ జూన్ 07, ప్రభాత వార్త:** రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని భూ భారతి ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సిపిఎం నల్గొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తుందని ఇప్పటికే రెండు సీజన్లు ముగిశాయని ఈ వాన కాలం సీజన్ తో మూడు సీజన్లను అవుతాయని చెప్పారు. ఇప్పటి వరకు రైతు భరోసా చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు ఆశ్రయించి అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని పంటల సాగు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పెట్టుబడి కోసం అందించే రైతు భరోసాని వెంటనే అందించే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. మూడు సీజన్లో కలుపుకొని ఒకేసారి నిధులు విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న రైతుబంధు వెంటనే విడుదల చేసి అందరికి రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని నకిలీ విత్తనాలను పురుగుల మందులను అరికట్టాలని కోరారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టిన అరికట్టాలన్నారు. సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యకమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికారి మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి సయ్యద్ హాషం, చినపాక లక్షీ ్మనారాయణ, వీరెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ

*హాలియా, ప్రభాతవార్త, జూన్7:*



అనుముల మండలంలో, హాలియా మున్సిపాలిటీలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. అనుముల మండలం ఇబ్రహీంపేట ఈద్గా ప్రాంతంలో ఈదుల్!! ఏ !! అదః బక్రీద్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి బక్రీద్ వేడుకలో పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, నజురుద్దీన్, బాబుద్దిన్, మజార్ మోహినిద్దీన్, మర్ల చంద్రారెడ్డి, గడ్డం రమణయ్య, సోమిరెడ్డి, ముస్లిం సోదరులు హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అక్బర్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంజత్ ఖాన్, ఖలీల్ ఖాన్, ఇక్బాల్, అన్వర్ ఖాన్, ఎండి మహమ్మద్, మోలానా గౌస్, మత పెద్దలు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన కమిటీ పతాధికారుల పరిచయ కార్యక్రమం

*నల్గొండ టౌన్ / జూన్ 07,ప్రభాతవార్త:*



భారత జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నల్గొండ మండల బిజెపి నూతన కమిటీ పతాధికారుల పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోక్ష జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపు దిశగా అడుగులు వేయడానికి గ్రామ మండల కమిటీలను చైతన్య పరుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాకి నరసింహ, సురుకంటి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు రేగట్టే రుక్మా గౌడ్, పంజాల యాదగిరి గౌడ్, చింతపల్లి వెంకన్న, కార్యదర్శులు సుంకరబోయిన లింగ స్వామి యాదవ్, పగిళ్ల వెంకన్న, బొప్పని అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు

**డిండి, జూన్ 7, ప్రభాతవార్త** డిండి మండల కేంద్రంలోని ఈద్గా



ఖాద్రియాలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ ఘనంగా జరుపుకున్నారు. పండితులు నాజూరుల్ హక్ బక్రీద్ పండుగకి సంబంధించి నమాజ్ చదివించారు. పెద్దలు పిల్లలు ఒకరికి ఒక్కరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండితులు బక్రీద్ (ఈదుల్ ఫితర్ )గురించి స్పష్టంగా వివరించడముతో సహా (ఈదుల్ ఫితర్) అద్భుతంగా భావించాలన్నారు. డిండి పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్ ఈద్ ఉల్ ఫితర్ వేడుకలకు సంబంధించి మాట్లాడుతూ హిందూ ముస్లింలు కలిసిమెలిసి సోదర భావం సమానత్వం సమైక్యత స్ఫూర్తిని నింపే విధంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, ఖాద్రీయ, మజీద్ ఇమామ్ నజ్రూలుల్ హక్, అబ్దుల్ రజాక్, కరీం, ఖలీం, మహమూద్ రషీద్, ఖయ్యూం, జిలాని , ఉమర్, పీర్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# గంధముల ప్రాజెక్టు నిర్మించడం కేసిఆర్ కల

-గంధమల ప్రాజెక్టు గత ప్రభుత్వంలోనే మంజూరు అయింది
- గతంలో కాంగ్రెస్ బిజెపి నాయకులే ప్రాజెక్ట్ నిర్మాణం అడ్డుకున్నారు.
-కాలేశ్వరం మల్లన్న సాగర్ లేకుండా గంధమల ప్రాజెక్టుకు నీరు తీసుకువచ్చి చూపించండి
-ఒకసారి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు బ్రిడ్జ్‌లకు మళ్లీ శంకుస్థాపన చేయడమేంటి
- గొంగిడి మహేందర్ రెడ్డి ఫైర్....



యాదగిరిగుట్ట జూన్ 7 ప్రభాతవార్త : యాదగిరిగుట్ట పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వృధా అని ప్రాజెక్టు కూలిపోయింది అని మాట్లాడిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు కాలేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన గంధమాల ప్రాజెక్టుని శంకుస్థాపన చేయడం పట్ల ఆశ్చర్యను వ్యక్తం చేశారు.అసలు గంధమాల ప్రాజెక్టుని కొత్తగా మంజూరు చేయించారా అంటూ ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలను ప్రశ్నించారు..గత ప్రభుత్వంలో కెసిఆర్ గంధమాల ప్రాజెక్ట కాళేశ్వరంలో అంతర్భాగంగా డిజైన్ చేసిన ప్రాజెక్టు అన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలేరు భువనగిరి తుంగతుర్తి ప్రాంతాలకు సాగునీరు అందించాలని 9.8 టీఎంసీలతో 2015 లో ప్రాజెక్టు మంజూరు చేశారు అన్నారు.కాంగ్రెస్ బిజెపి నాయకులు గ్రామాలు మునిగిపోతాయి అని రైతులను రెచ్చగొట్టి ఆ ప్రాంతంలో అలజడి లేపి ప్రాజెక్టు నిర్మాణ అడ్డుకున్నారు అన్నారు.ప్రజల కోసం ప్రాజెక్టుని 4.28 టీఎంసీలకు కట్టెలు 2018లో తగ్గించి టెండర్ కి పిలవడంతో గుత్తా అమిత్ రెడ్డికి టెండర్ దక్కించుకొని పనులు ప్రారంభించారు అన్నారు.మళ్లీ ప్రజలు ఆందోళన చేస్తే ప్రాజెక్టుని1.41 టీఎంసీ కి తగ్గించి డబ్బులు కేటాయించిన తర్వాత ఎన్నికలు రావడంతో ప్రాజెక్టు వర్క్ పెండింగ్లో ఉంది అన్నారు.గతంలో సాంక్షన్ అయిన ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తూ ఇప్పుడు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం సాంసంగ్ చేసినట్లుగా కొత్తగా నిధులు మంజూరు చేయించినట్లుగా మాట్లాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ...గంధముల ప్రాజెక్టు నిర్మించడం కేసిఆర్ కళా ఉన్నారు కేవలం కొంతమంది నాయకులు అడ్డుపడడం వల్లనే ప్రాజెక్టు ఆగిపోయింది అన్నారు.కెసిఆర్ నిర్మించిన మల్లన్న సాగర్ ద్వారానే గంధమాలు ప్రాజెక్టుకు నీరు రావాలి అన్నారు రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ నుండి కాకుండా గంధమాల ప్రాజెక్టుకు నీరు తీసుకు రాగలరా అన్నారు.యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజీ 182 కోట్లతో కెసిఆర్ ప్రభుత్వంలో మంజూరు చేసి జీవో నెంబర్ 87 ద్వారా రిలీజ్ చేసి అప్పటి వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సైదాపురం గ్రామంలో శంకుస్థాపన చేశారు అన్నారు.మెడికల్ కాలేజీ స్థల మార్పు కోసం మల్లాపురం గ్రామంలో నిర్మించాలని గత ప్రభుత్వంలో మంత్రులు ఎమ్మెల్యేల సలహాల ప్రకారం మల్లాపురం గ్రామంలో స్థల పరిశీలన చేయడం జరిగింది అని అన్నారు.మెడికల్ కాలేజీ నిర్మాణం ఎక్కడ జరుగుతుంది అనేది ఇప్పటివరకు క్లారిటీ లేదని తప్పకుండా మెడికల్ కాలేజీ మల్లాపురం లోనే నిర్మించాలని అన్నారు..కొలనుపాక కాల్వపల్లి హైలైట్ బ్రిడ్జిలు కూడా గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేసి నిధులు మంజూరు చేశారు మళ్లీ ఆ బ్రిడ్జ లకు ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేయించడం ఏంటి అని ప్రశ్నించారు.ఒకసారి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు బ్రిడ్జిలను మళ్లీ శంకుస్థాపన చేయడం ఏంటి అని అధికారులను ప్రశ్నించారు.యాదగిరిగుట్ట ఆలయాన్ని కేసీఆర్ 1200 కోట్ల ప్రభుత్వ ఖజానాతో ప్రపంచం అబ్బురపడేలా ఆలయ నిర్మాణం చేయడంతో ఇప్పుడు ఒక్కొక్క రోజుకి 90 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు ఇప్పుడు ప్రభుత్వానికి ఈ ఆలయంతో వేల కోట్ల ఆదాయం వస్తుంది అన్నారు.ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి కోసం బడ్జెట్లో ఒక్క రూపాయి మంజూరు చేయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.స్వామి ఆలయ గోపురం బంగారు తాపడంలో భాగంగా గత ప్రభుత్వ ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు తమ వంతుగా కిలోల బంగారం విరాళంగా ఇస్తే ఇప్పుడు అదే బంగారంతో స్వామివారి ఆలయ గోపురానికి బంగారు తాపడం నిర్మించారు తప్ప మీ ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి గాని ఎమ్మెల్యే గాని నాయకులు గాని ఒక్క తులం బంగారం స్వామివారి బంగారు తపడంలో విరాళంగా ఇచ్చారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి. మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ బీరప్ప. పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి. టిఆర్ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగలికుంటతండాలో ఘనంగా ప్రతిష్ట మహోత్సవములు



మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త

వ ం డ ల ం ల ో ని మంగలికుంటతండా గ్రామంలో శనివారం శ్రీఅభయ ఆంజనేయస్వామి ప్రతిష్ట మహోత్స వ కార్యక్రమాలు, గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు 2వ రోజు ఘనంగా జరిగాయి. గణపతి పూజలు, గోమాతకు పూజలు, జలాభిషేకములు, మేళతాళములతో, భజన కోలాటములతో ఊరేగింపు కార్యక్రమాలు, గ్రా మ బలిహరణ, ధాన్య పుష్పశయ్యాదివాసములు, మూలమంత్ర సహిత చండీయాగము, వివిధ హోమములు, ప్రతిష్ట పూజలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కా



ర్య క్రమాలలో వేద పండితులు సాధు రామయ్య,ఇరువంటి వెంకటరమణశర్మ,ప్రతిష్ట కమిటి సభ్యులు భూక్య పాపారావు,రమేష్,నాగేశ్వరరావు,పెద రవి,భాస్కర్, రా మారావు,పటేల ్,బారం సైదా,బాలాజీ,హుస్సే న్. శ్రీను,ముకుంద, సీతారాములు, గ్రామ కార్యదర్శి బాణోతు సునితతోపాటు కార్యక్రమాలకు సహకరించిన దాతలు,గ్రా మ పెద్దలు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో శనివారం భారతి విద్యామందిర్ సందీప్‌రెడ్డి మెమోరియల్ స్కూల్ పూర్వ విద్యార్థులంతా సమ్మేళనం కార్యమాలను కను ్నల పండువగా నిర్వహించారు. విద్యాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. కందిబండ గ్రామంలోగల విద్యార్థులంతా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఉపాధ్యాయులకు సన్మానములు, బహుమతుల ప్రదానోత్స వ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అందరు కలిసి ప్రేమ, ఆప్యాయతలు పంచుకొని కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాలలో పత్తిపాటి నాగిరెడ్డి,నాగలక్ష్మి,ముడియాల వీరారెడ్డి,తిరుపారెడ్డి,వెంకటేశ్వర్లుతోపాటు అనేక మంది ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు నేలకొరిగిన భారీ వృక్షాలు

రెండు గంటలు స్తంభించిన ట్రాఫిక్
నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు- అంధకారంలో పలు గ్రామాలు





పాలకీడు జూన్7 ప్రభాతవార్త

పాలకీడు మండలం గురుగుంట్ల పాలెం లో శనివారం సాయంత్రం వేసిన ఈదురుగాలులకు భారీ వృక్షాలు నేలకొరిగి నేరేడుచర్లజాన్ పహాడ్ రహదారిపై రెండు గంటలు ట్రాఫిక్ స్తంభించిపోయింది, గత రెండు మూడు రోజుల నుండివిపరీతమైన ఎండలు ఉక్కపోతతో ప్రజలు తల్లడిల్లి పోతున్నారు, ఊహించని విధంగా నేడు సాయంత్రం వీచిన ఈదురు గాలులకు భారీ వర్షానికి గుడిగుంట్ల పాలెం గ్రామ శివారు నుండి సాయిబాబా స్తూపం వరకు 33 కె.వి విద్యుత్తులైన లో ఒక స్తంభం, 11 కె.వి లైన్ లో 25 స్తంభాలు నేలకొరిగి పాలకీడు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారంతో నిండిపోయాయి, నేరేడుచర్లజాన్ పహాడ్ రహదారిపై వృక్షాలు నేలకొరడంతో కిలోమీటర్ల కొద్దీ సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది, ఎస్ ఐ లక్షీ ్మ నరసయ్య సిబ్బందితో వచ్చి జెసిబి తో నేలకొరిగిన వృక్షాలను తొలగిం చారు, మాజీ ఎంపీపీ గోపాల్ వృక్షాల తొలగింపును పర్యవేక్షి ంచారు

## ప్రభుత్వ విప్ ను సన్మానించిన



## ఉద్యోగ సంఘాల నాయకులు

యాదగిరిగుట్ట, జూన్ 7 ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు ఆయనను కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టీఎన్జీవో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు పెండెం శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ ఖాదీర్, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి నరసింహ, యాదాద్రి లక్షీ ్మనరసింహస్వామి దేవాలయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు ఆకునూరి నరసింహ, మహేందర్ పాల్గొన్నారు





## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాల, శ్రీకృష్ణ ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు,పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచా ర్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

### -బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త

వికసిత్‌భారత్ లక్ష్యంగా కేంద్రంలో నరేంద్రమోడి నాయకత్వంలో గత 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలుఅభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిపై విస్తృత ప్రచారం కల్పించాలని బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేనిశ్రీనివాస్‌రావు అన్నారు.పార్టీ రాష్ట్ర జిల్లా కమిటీల ఆదేశాల మేరకు శనివారం స్థానికంగా మిర్యాలగూడ మండల కమిటీఅధ్యక్షులు జంగిలి రవికుమార్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ జిల్లాఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డితో కలిసి మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా పారదర్శకమైన పాలనఅందిస్తున్న బిజెపి పార్టీ బలోపేతానికి చేపట్టి విజయయాత్రలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.పర్యావరణ పరిరక్షణ కొరకు అందరూ కృషి చేయాలని, అందులో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటివాటిని సంరక్షించాలన్నారు. అదే విధంగా ఈనెల 21న జరిగే



అంతర్జాతీయ యోగా దినోత్సవం పార్టీలకతీతంగాప్రజల మధ్యలో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు ఎడ్ల రమేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్‌లో సంస్థాగతంగా పటిష్టపరచాలి

### -కోర్ కమిటి సభ్యులు దైద సత్యంమాదిగ

మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా గత మూడు దశాబ్దాలుగా అందరి సహకారంతో అవిశ్రాంత పోరాటం చేసిన పద్మశ్రీ మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీ ఎస్, దాని అనుబంధ సంఘాలను సంస్థాగతంగా పటిష్టపరచాలని సంఘం కోర్ కమిటీసభ్యులు దైద సత్యంమాదిగ అన్నారు. శనివారం సంఘం నాయకులు సందాల సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిననియోజకవర్గస్థాయి సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి మచ్చ ఏడుకొండలుమాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులుబకరం శ్రీనివాస్‌లతో కలిసి అయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతి గ్రామంలో సంఘం నూతన కమిటి ఏర్పాటుతోపాటు జెండా దిమ్మెలను ఏర్పాటు చేసి జెండాలను ఆవిష్కరించి సంఘం క్యాడర్‌కు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగానియోజకవర్గ పార్టీలోని ఐదు మండలాలకు ఇంచార్జిలను ప్రకటించారు. వేములపల్లి ఇంచార్జిగా సందాల సాంబయ్య, మిర్యాలగూడ-బకరం శ్రీనివాస్, దామరచర్ల-కలకొండ హరీష్,





అడవిదేవులపల్లి-అందాల మధు, మాడ్గులపల్లి -దైద రవిలను మండలాల ఇంచార్జిలుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పట్టణ సంఘం అధ్యక్షులు దైద శ్రీను, ఎమ్మార్పీ ఎస్ మిర్యాలగూడఅధ్యక్షులు మహంకాళి సురేష్, అధికారప్రతినిధి సురేష్, దైద శ్రీకాంత్, శరత్, దైద వెంకటేష్, ఎల్లన్న, సురేష్, సువర్ణరాజు,మ ధు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనపై ప్రశంషల జల్లు

మాడుగులపల్లి, జూన్ 07ప్రభాతవార్త



వికసిత్ భారత్, అమృత కళం సేవా, సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు మోడీ ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భముగా,, మండల అధ్యక్షుడు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో, మండల సమావేశం ఏర్పాటు, అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జి సజ్జల నాగిరెడ్డి పాల్గొని బీజేపీ ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి కార్యక్రమలపై మాట్లాడారు. కార్యక్రమంలో, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మ కంటి నరసింహ, యువమోర్చా జిల్లా నాయకుడు కడియం సైదులు, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, మండల నాయకులు చిల్లెంకి మల్లేష్ యాదవ్, గురు స్వామి దశరథ జక్క ఇంద్ర, రామ్ రెడ్డి, దశరథ, బిక్షం నాయక్, విద్యాసాగర్ బూత్ అధ్యక్షులు రంజిత్, చిలుముల శ్రీనివాసరెడ్డి, నల్లపూస సైదులు, కాటం మురళి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేలైన వంగడాల ఎంపికతోనే అదికో త్పత్తులు

త్రిపురారం.ప్రభాత వార్త:



ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని శాస్త్రవేత్తలు ఆయకట్టు ప్రాంతంలో మన్నిక గల అధిక దిగుబడులు వచ్చే ందుకు శాస్త్రీయంగా రూపొందించిన కావేరి టిల్లు లాంటి వంగడాలతో అధిక ఉత్పత్తులు సాధించవచ్చని కావేరి సీడ్స్ జిల్లా సేల్స్ మేనేజర్ ఇంటికాల సుమన్ అన్నారు. కావేరి టిల్లు వంగడాల వినియోగంపై శనివారం మండలంలోని అప్పలమ్మ గూడెం లో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయకట్టు,ఆయక ట్టే తర ప్రాంతాలలో వరి సాగు చేస్తున్న రైతులు భూసార పరీక్షల కనుగుణంగా అనుభవం ఉన్న అభ్యుదయ రైతుల సూచన మేరకు ఖరీఫ్ రబీ సీజన్లలో ఈ పొంగడాలను విరివిగా నాటుకోవచ్చన్నారు. 125 135 రోజుల పంట కాలం గల ఈ సన్న రకం వంగడం దృఢమైన కాండం, అధిక పిలుకలతో తక్కువ ఎత్తులో పెరిగి తెగుళ్ళను తట్టుకునే, తినడానికి అనువైన అధిక దిగుబడి సామర్థ్యం గల ఈ వంగడాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. లోతుగా నేల దున్నడంతోపాటు పచ్చి రొట్టె ఎరువుల వినియోగం సస్యరక్షణ చర్యలతో సమర్ధవంతమైన నీటి యాజమాన్య పద్ధతులను పాటించి ఎకరాకు50 బస్తాల వరకు దిగుబడి సాధించవచ్చ న్నారు. ఈ వంగడాలను సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలలో అవసరమైన సూచనలు సలహాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కంపెనీ అందిస్తున్న పలు కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంపిణీ దారులు వెంపటి శ్రీనివాస్, అభ్యుదయ రైతులు దానవత్ సుశీల్ నాయక్, మంగ్యా నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులున్నారు.





## అత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన పోలీసులు

మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త



కుటుంబ కలహాల కారణంగా అత్మహత్యకు యత్నించిన మహిళను శనివారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు కాపాడారు.టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..పట్టణంలోని చైతన్యనగర్‌కు చెందిన శ్రీలత మిర్యాలగూడ రైల్వే ట్రాక్‌పై అత్మహత్య చేసుకుంటున్నట్లు డయల్ 100కాల్‌లో సమాచారం రాగా టూటౌన్ కానిస్టేబుల్ పి.ధనుంజయ, హోంగార్డ్ నాగరాజులను అప్రమత్తం చేశారు. వెంటనే మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి ధనుంజయ మహిళను సురక్షితంగా కాపాడి పోలీస్‌స్టేషన్‌కు తీసుకరాగా సిఐ సోమనర్సయ్య కౌన్సిలింగ్ ఇచ్చి వారి బంధువులకు అప్పజెప్పడం జరిగింది..మహిళ ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ ధనుంజయ, నాగరాజులను మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మాడుగులపల్లి, జూన్ 07 ప్రభాతవార్త



పాములపాడు గ్రామానికి చెందిన, చింతల చర్ల లక్ష్మణ్ ఇటీవలఅనారోగ్యం తో మరణించగా విషయంతెలిసిన నాయకులు,యాతం జానకి రెడ్డి, మాజీ సర్పంచ్ యాతం లక్ష్మీ నరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు, 20500 లను ఆర్థికసాయంగా,చింత కాయల సైదులు, తోట సత్తి రెడ్డి, మట్టారెడ్డి, నాగయ్య, సంతోష్, సబ్బు శ్రీనివాస్ రెడ్డి, జెర్రి పోతుల జానకి రాములు లు,కలసి మృతుడి కుటుంబ సభ్యులకు అందచేశారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శనివారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఈద్గాల వద్దకు ముస్లీం సోదరులు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ప్రార్థనల అనంతరం వివిధ పార్టీల నాయకులు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లీం సోదరులకు బక్రీద్ సుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యాక్రమాల్లో ముస్లీం సోదరులు మహ్మద్ బాబా షరీఫ్, మహ్మద్ మీర్ అంజద్ అలీ, చోటేబాబా, ఖయ్యూం, రహీం తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల లో విజయానికి కృషి చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

*నేరేడుచర్ల జూన్ 7 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో గెలుపొందడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలుచల్లా శ్రీలత రెడ్డి పిలుపునిచ్చారు, శనివారం నేరేడుచర్ల బీజేపీ కార్యాలయంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించినపట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ లో భారత సైన్యం అద్భుత



విజయం సాధించిందని కొనియాడారు, ఈనెల 17 నుండి 21 వరకు యోగ డే పాటించాలని కోరారు, అనంతరం పట్టణఉపాధ్యక్షులుగా కాంపెల్లి నారాయణరెడ్డి, ఎడ్ల నాగమణి, జూలూరి అశోక్, గంధం శావయ్య, ప్రధాన కార్యదర్శులుగా ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, కార్యదర్శులుగా బుస్సా విమల, గుంజ అరుణ, పొలిశెట్టి కిరణ్, పగిడిమర్రి వాసు, కోశాధికారిగా రాచకొండ శ్రీనివాసు ను నియమించారు, ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ నరేందర్ రెడ్డి, సంఘటనా సంరచనా ప్రభారి శోభారెడ్డి, బిజెపి నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరి రమేష్, ఉరిమల్ల రామూర్తి, నమ్మొజు శ్రీరాములు, కృష్ణవేణి, ఎడవెల్లిసైదిరెడ్డి, రఘునాథరెడ్డి ,దేవిరెడ్డి నాగిరెడ్డి, మధు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అర్చకులు శ్రీనివాసచార్యులు మృతి పట్ల సంతాపం

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 7, ప్రభాతవార్త*

: హుజూర్ నగర్ పట్టణంలో మూడో వార్డు లో నివాస ఉంటున్న బూరుగడ్డ వేణుగోపాల స్వామి దేవాలయ అర్చ కులు, గాయకుడు ముడుంబ శ్రీనివా సచార్యులు కొంతకాలంగా అనారో గ్యం తో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. శనివారం ముడుం బై శ్రీనివాసాచార్యులు పార్థివదేహాని కి ఐ ఎన్ టి యుసి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి యరగాని నాగన్న గౌడ్ తో పాటు పలువురు నాయకులు, ప్రముఖులు, బ్రాహ్మణ సంఘం నేతలు పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ ముడుంబై శ్రీనివాస చార్యులు తండ్రి ముడుంబై సీతారా మానుజ చార్యులు గొప్ప సినీ సంగీత దర్శకుడు గా, యాదగిరిగుట్ట ఆస్థాన మాజీ విద్వాంసులుగా, బూరుగడ్డ దేవస్థానంలో ప్రధాన అర్చకుడిగా పని చేసిన వ్యక్త ని కొనియాడారు. సంగీత విద్వాంసుల కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాస చార్యుల కుటుంబం లో కూతుర్లు, కుమారుడు అందరూ చక్కని నేపథ్య గాయకులు గా పేరు తెచ్చుకున్నారని కొనియాడా రు. వారి మరణం పట్ల చింతిస్తూ వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చా లని కోరుకుంటున్నానని తెలిపి కుటుంబ సభ్యులకు



ప్రగాఢ సానుభూ తిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల మాజీ ఎంపీపీ ముడావత్ కొండా నాయక్, మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి శివ, వర్ధాపురం మాజీ సర్పంచ్ బచ్చలకురి బాబు, కుమారుడు మనోహరా చా ర్యులు, ఎరగాని పూర్ణ, సుబ్బారావు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నా రు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 07, ప్రభాత వార్త :*

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని ముస్లిం మతపెద్ద ముఫ్తి మహమ్మద్ గౌస్ ఉద్దీన్ అన్నారు. శనివారం బక్రీద్ పండుగ( ఈద్ఉల్అజహా ) నువ్వు పురస్కరించుకొని హుజూర్ నగర్ పట్టణంలోని అలాగేగిరి రోడ్ లో ఈద్గా వద్ద పండుగ ప్రత్యేక నమాజు నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం దేవునికి విధేయ త చూపడానికి, తన కుమారు డు ఇస్మాయిల్ ను బలి ఇవ్వడా నికి సిద్ధపడటం ద్వారా దేవుని ఆజ్ఞకు విధేయత చూపి నందుకు గుర్తుగా జరుపుకుంటా రని తెలిపారు. ఈ పండుగ భగ వంతుడైన అల్లాహ్ పట్ల భక్తి ని, త్యాగంతో పాటు ముస్లింల దాతృత్వాన్ని తెలుపుతుంద న్నారు. బక్రీద్ పండగ సందర్భం గా ముస్లిం సోదరుల కుటుంబా లు మేకపోతులు, గొర్రె పొడేళ్లు ను ఖుర్బానీ బలి ఇవ్వడంతో పాటు మాంసాన్ని పేద ముస్లిం ల కు, బంధువులకు ఇతర పేదల కు పంచిపెట్టడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. అజీజ్ పాషా, ఎం ఏ అబ్దుల్ మజీద్, బాజీ ఉ ల్లా, ఎస్.కె మన్సూర్ అలీ, ఎస్.కె బిక్కన్ సాబ్, ఎస్కె సైదా మేస్త్రి రహమతుల్లా, జహంగీర్ సిరాజ్, రఫీ, రహీం, సలావుద్దీన్, మోహిన్, సద్దాం, ఖయ్యుమ్, రసూల్ రహీం, మజీద్, నాగుల్ మీరా రోహిత్, సలీం, అబుల్ కలాం ఆజాద్, మంజూర్, ఇమ్రాన్, పాల్గొన్నారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్.

*మఠంపల్లి జూన్ 07 ప్రభాతవార్త.*

బక్రీద్ పండుగ దేవుని పట్ల భక్తిని త్యాగం మరియు దాతృత్వాన్ని సూచిస్తుందని త్యాగానికి ప్రతికే ఈ బక్రీదు పండుగని ముస్లిం పెద్దలు అన్నారు శనివారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండలంలోని రఘునాధపాలెం గుండ్లపల్లి పెదవీడు చౌటపల్లి మఠంపల్లి మసీదుల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పేదలకు పండ్లు దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. జూన్.07 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ృ చెంచులక్ష్మి ృ సమేత శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ృనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యూబా దేశానికి అండగా నిలబడదాం

*హుజుర్ నగర్ టౌన్, జూన్ 07, ప్రభాత వార్త:*

క్యూబా దేశం పై అగ్రరాజ్యం అమెరికా పలు ఆర్థిక ఆంక్షలు విధించడం మూలంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వారి ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు, పట్టణ అధ్యక్షుడు ఇంది రాల నరేష్ లు అన్నారు. శనివారం ో క్యూబా సంఘీభావ నిధి వసూలు కార్యక్రమం చేపట్టారు వసూలు చేసిన నిధిని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కి అందజేశారు. అనంతరం వీరబాబు మాట్లాడుతూ క్యూబా పై అగ్రరాజ్యం అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు వల్ల క్యూబా దేశం 65 ఏళ్ల నుండి నలిగిపో తుందన్నారు. అమెరికా ఆంక్ష లు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసి, ప్రజల జీవన ప్రమాణాలను హరి స్తున్నాయన్నారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘన చేస్తూ అమెరికా చేస్తున్న దుర్మార్గాలను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయన్నారు. అమెరికా దేశానికి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న కమ్యూనిస్టు దేశం క్యూబా ఉనికి లేకుండా చేయాలనే అగ్ర దేశం ఉద్దేశం నెరవేరదన్నారు. అమెరికా ఆంక్ష లు ఫలితంగా క్యూబా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా తదెబ్బతిని ఆహారం, ఔషధా లు, ఇందనం వంటి నిత్యావసర వస్తు వుల కొరత క్యూబా ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిందన్నారు. క్యూబా ప్రజల ఆకాంక్షలు, తమ మానవ హక్కుల కోసం వారు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియ జేస్తూ క్యూబా దేశ ప్రజలకుడివైఎఫ్ఐ ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలి శెట్టి యాదగిరిరావు ,మట్ట పల్లి సైదులు, పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు,




## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



*నేరేడుచర్లజూన్ 7 ప్రభాతవార్త*

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనిమున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడంకోసం కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు స్థానికమున్సిపాలిటీలలో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 6, 10 వార్డులలో తడి చెత్త పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా తడిచెత్త పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య వాహనంలో వేయాలని కోరారు. వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిని క్లోరిన్ టెస్టులు చేసి పరిశీలించారు. అనంతరం వార్డులలో మురుగు కాల్వలు పూడిక తీసి నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, రిటైర్ట్ ఉద్యోగి చింతకుంట్ల పూర్ణచంద్రా రెడ్డి, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఆర్ పి లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన ఫలితాలు



*నేరేడుచర్ల జూన్ 7 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన ను అందించడంతో మెరుగైన ఫలితాలు సాధించినట్లు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు పేర్కొన్నారు, శనివారం ఆయన బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నురుశాతం సాధించిన ఫలితాల పత్రాలను ప్రదర్శిస్తూ ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూఅన్ని వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ చిన్నారులను చేర్పించాలని కోరారు, ఇటీవల వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించినట్లు వివరించారు. విద్యార్థులకు అహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు. పైసా ఖుర్చులేకుండా డిజిటల్ బోర్డుల ద్వారా కార్పోరేట్ విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, జానకిరాములు, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నాగమణి, బానుమతి, బాలు, యాదగిరి, కట్టా శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## గరిడేపల్లి లో ఘనంగా బక్రీద్

*గరిడేపల్లి, జూన్ 7, ప్రభాతవార్త :*



గరిడేపల్లి మండలంలో శనివారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. త్యాగానికి విశ్వాసానికి ప్రత్యేకమైన బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఆనంద ఉత్స వాల మధ్య జరుపుకున్నారు.

## స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం



*రాజాపేట, జూన్ 7 ప్రభాతవా ర్త*

రాజపేట మండలం బేగంపేట ఉన్నత పాఠశాల 1993 94 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు శనివారం మృతి చెందిన తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. పాఠశాలలో కలసి చదువుకున్న నాగారం బాలకృష్ణ గత నెల 30వ తేదీన మృతి చెందగా శనివారం జరిగిన సంతాప కార్యక్రమంలో తోటి 1993 94 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొని కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం అందజేసి 26, 101 రూపాయలు జమ చేసి బాలకృష్ణ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, పలువురు పార్టీల నాయకులు బాలకృష్ణ స్నేహితులను అభినందించారు.

## బిజెపి మండల నూతన కమిటీ నియామకం



*తుర్కపల్లి, జూన్ 7 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండల నూతన కమిటీని శనివారం మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. మండల ఉపాధ్యక్షులుగా ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను, వాకుడోత్ సాయికుమార్ నాయక్, తాటికొండ నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శులు ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, కార్యదర్శులు పోలబోయిన మహేష్, గోనె విజయ్, ,వజ్రొజు బాలకృష్ణ,గుగులత్ కరుణ, నరసింహ నాయక్ , కోశాధికారి గా కోట భాగ్యలక్ష్మి ్మ విజయ్, లను నియమించారు

## భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించిన ఆలయ ఈవో కొండపైన ఫిర్యాదు బాక్స్ లు ఏర్పాటు

*.. యాదగిరిగుట్ట జూన్ 7 ప్రభాతవార్త :*





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి ఆలయంలో స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో రాష్ట్ర నలుమూలల నుంచి తరలివస్తున్న సందర్భంగా భక్తుల సౌకర్యాలపై ఆలయ ఈవో వెంకట్రావు ‌తిళీ ప్రత్యేక దృష్టి పెట్టారు.ఇందులో భాగంగా శనివారం కొండపైన క్యూ లైన్లు భక్తుల రద్దీ ప్రాంతాలను పరిశీలించిన ఆలయ ఈవో భక్తుల కోసం కూల్ వాటర్ మజ్జిగ భక్తులకు అందించే విధంగా ఏర్పాటు చేశారు క్యూలైన్లో గంటల తరబడి వేచి ఉన్న భక్తులకు కూల్ వాటర్ మజ్జిగ అందించడంతో భక్తులు ఆలయ ఈవో పనితీరును కొనియాడారు.కొండపైన భక్తుల కోసం



ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేసిన ఆలయ ఈవో ఆలయ ప్రాంతంలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు కొండపైన ఎలాంటి ఇబ్బందులు కలిగిన భక్తులకు సౌకర్యాలకు అనుగుణంగా ఏదైనా మార్పులు కావాలనుకున్న స్వయంగా భక్తులు వారి సలహాలు సూచనలు ఫిర్యాదులను రాసి ఫిర్యాదు బాక్సో వేయడం ద్వారా భక్తుల సమస్యలను నేరుగా ఆలయ కార్య నిర్వహణ అధికారికి చేరే విధంగా ఏర్పాట్లు చేశారు తద్వారా భక్తుల సమస్యలను తెలుసుకున్న ఈవో భక్తులకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలను మార్పులు చేయడానికి అవకాశం ఉంటుందని ఆలయ ఈవో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదు బాక్సను కొండపైన ఆలయ ప్రధాన కార్యాలయము. వీఆర్వో కార్యాలయం ముందు. డోనర్ సెల్. క్యూ కాంప్లెక్స్ ముందు. తులసి కాటేజ్ వద్ద. ప్రసాద విక్రయశాల ముందు ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేసినట్టుగా ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



*రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త*

రాజాపేట గ్రామం లోని ఎండీ మయిముభి మృతి చెందగా శనివారం కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ వారు 5000 ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమం లో చెలమలపల్లి లక్ష్మన్, సంగం మధు, చిగుళ్ల బిరయ్య, సాధనబోయిన శంకర్, సంగం వేణుగోపాల్, కోయ మధు, కోయ అమర్, గడ్డం కృష్ణ, ఎర్ర చిన్న, సిరిపంగా గణేష్, ఎండీ ఖాజా, హైమత్, బుక్య గణేష్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు

## దేవస్థానానికి నగదు బహూకరణ



*. రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త*

మండలంలోని రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు 10,116 రూ++ లు గుజ్జ రామచంద్రం కవిత దంపతులు శనివారం బహుకరించారు. కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ను ద్వాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని రఘునాథపురం వాస్తవ్యులు గుజ్జా రామచంద్రం ధర్మపత్ని కవిత దంపతులు శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సౌమిత్రి రఘునాథ చార్యులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వారి శాశ్వత ధూపదీప నైవేద్యం కు ఫిక్స్ డిపాజిట్ కి రూఖిఖి 10,116/ రూపాయలను ఆలయంలో శ్రీ స్వామివారికి సమర్పణ చేసి అనంతరం ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి కి అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రం కవిత దంపతులను, ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి ఆలయ కమిటీ సభ్యులు శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మృతి చెందిన హమాలి కుటుంబానికి ఆర్థిక సాయం



*రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో మరణించిన హమాలీ సంఘం అధ్యక్షుడు వస్పరీ ఐలయ్య కుటుంబానికి తోటి హమాలీ కార్మికులు 7000 రూపాయలు ఆర్థిక సాయం శనివారం చేశారు. కుటుంబాన్ని పరామర్శించారు.

## గిరిప్రదక్షిణ లో పాల్గొననున్న అయిలయ్య

*...యాదగిరిగుట్ట జూన్ 7 ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి ఆలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం అయినటువంటి స్వాతి నక్షత్రం సందర్భంగా8 6 2025 ఆదివారం రోజు ఉదయం 5:30 నిమిషాలకు ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట శ్రీ లక్షి ్మ నరసింహ స్వామి వారి గిరిప్రదక్షి ణ లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఈ గిరిప్రదక్షి ణలో స్వామి వారి భక్తులు పెద్దఎతున్న గిరిప్రదక్షి ణ చేసి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరుతున్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## ముఖ్యమంత్రి కి నాగలి బహూకరించిన శంకర్

*రాజాపేట, జూన్ 7 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాగలిని బహుకరించారు. తుర్కపల్లి మండలం తిరుమలపురం వద్ద జరిగిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరైన సందర్భంగా మొదటగా చాపర్ వద్ద పుష్పగుచ్చం అందజేసిన బీర్ల శంకర్ కార్యక్రమం ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డికి నాగలిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి బహుకరించి తన అభిమానాన్ని రైతులపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలకు, రైతాంగానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సేవ, సహకారాలను అన్నదాతల పక్షాన రైతుల ఆరో ప్రాణమైన నాగలిని అందజేసినట్లు రైతుల పక్షాన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చెప్పినట్లు బీర్ల శంకర్ చెప్పారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం, పార్టీలో కూడా తాను కొనసాగడం గర్వంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న పథకాల కృతజ్ఞతలు సీఎంకు చెప్పినట్లు శంకరు తెలిపారు. బీర్ల శంకర్ తో పాటు ఆలేరు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

*తుర్కపల్లి, జూన్ 7 ప్రభాతవార్త*

సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని



సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 9 ,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక, కర్షక ,విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేపట్టడానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం కోసం తరగతుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య తూటి వెంకటేశం పాల్గొన్నారు

## ఆలయాన్ని సందర్శించిన ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్

*రాజపేట, జూన్ 7 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం (మఠం) ను శుక్రవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు, వంశపారంపర్య పురోహితులు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్, అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ లు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు చేసిన సందర్భంగా అష్టోత్తర గోత్రనామార్చనలతో పూజలు గావించారు. వేద ఆశీర్వచనం చేసిన అర్చకులు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేక శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసును మాజీ పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు,ఇమ్మడి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ తదితరులు స్వాగతం పలికి కృతజ్ఞతలు చెప్పారు.

# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

సూర్యాపేట టౌన్, జూన్ 07, (ప్రభాతవార్త):

జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుభారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితరులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.




## త్యాగానికి ప్రతీక బక్రీద్

సూర్యాపేట టౌన్, జూన్ 07, (ప్రభాతవార్త):

పట్టణంలోని ఈద్గాలో ముస్లిం సోదరులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి బక్రీద్ ప్రతీక అని ఈద్ ఉల్ అజ్ పండుగ త్యాగ స్ఫూర్తిని, అత్యున్నత భక్తిని సూచిస్తుందని అన్నారు.భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశాలని పేర్కొన్నారు. శాంతి, ఐక్యతకు బక్రీద్ ప్రతీక అని చెప్పారు.దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ, రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి, ప్రసన్న కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు...




## నష్టపరిహారం విడుదల

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలకు వడగళ్ళకు జిల్లాలోని పలు గ్రామాల్లో వరి, మొక్కజొన్న, మామిడి పంటలు దెబ్బతిన్నాయి. పరిహారం మంజూరు చేయాలని రైతులు, పలు రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి అంచనా వేసి పరిహారం మంజూరుకు ప్రతిపాదనలు పంపారు. ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున జిల్లా వ్యాప్తంగా 662 మంది రైతులకు రూ.110.40 కోట్లు ప్రభుత్వము విడుదల చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.1,104.07 ఎకరాలలో వివిధ పంటలకు నష్టం జరిగినట్లుగా అధికారులు నిర్ధయించి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. పరిహారము మంజూరు చేసింది. ఎకరానికి 10000 చొప్పున నష్టపరిహారము త్వరలో రైతుల ఖాతాల్లో వ్యవసాయ శాఖ అధికారులు జమ చేయనున్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

భువనగిరి రూరల్ జూన్ 07 ప్రభాతవార్త



:భువనగిరి పట్టణం లోని ఈద్గాలో బక్రీద్ సందర్భంగా శనివారం వేలాది మంది హాజరై ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువు సృష్టికర్త అల్లా సందేశం ఇచ్చారు. ప్రవక్త ఇబ్రహీం అలై హి సలాం ప్రతీక ఈ పండుగ అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు సంతోషకర వాతావరణం లో నిర్వహించినట్లు తెలిపారు. బక్రీద్ ముఖ్య ఉద్దేశం ప్రతి పేదవాడు ఈ రోజు కడుపు నిండా భోజనం చెయ్యాలి అనే అల్లా కోరికకు అనుగుణంగా ముస్లింలు బక్రీద్ శుభదినం రోజున వారు కోసిన మేకలను మూడు భాగాలు చేసి ఒక భాగం పేద వాడికి మరొక భాగం బంధువులకు మిగిలిన భాగం తమ కుటుంబ సభ్యులకు ఉంచుకోవడం అనాది కాలంగా ఆచరిస్తున్న ఆనవాయితీని కొనసాగించి పండుగ వేడుకలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మోలానా అక్బర్ ములిసాబ్ బాకీ ముల్లసాబ్. ఖాజా బషీర్ ఉద్దీన్. ఎం ఏ రహీం. ఇక్బాల్ చౌదరి. ఫరూక్. ఎండీ అవైస్ చిస్తీ. ఇల్యాస్. అమీన్ మైమన్. ఖాజా అజీమ్ ఉద్దీన్. ఎండీ షరీఫ్. కాజమ్. ఎండీ జకీర్. తదితరులు పాల్గున్నారు.

## యధా విధిగా ప్రజావాణి కార్యక్రమం

భువనగిరి ,జూన్ 7 ప్రభాతవార్త

వివిధ సమస్యల పై ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 9వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

## హిందువులు త్రైత సిద్ధాంత భగవద్గీతను అనుసరించాలి

భువనగిరి రూరల్ జూన్ 07 ప్రభాతవార్త



ఆచార్యా ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి వారి దివ్య ఆశీస్సులతో శనివారం భువనగిరి మండలం నందనం గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించిన శతాధిక గ్రంథములను ఇంటింటికి పరిచయం చేస్తూ సామాన్యుడికి కూడా సరళమైన భాషలో అర్థం అయ్యే త్రైత సిద్ధాంత భగవద్గీతను, అనుబంధ గ్రంధాలను చదివి దేవుని సారాంశం గురించి తెలుసుకొని తాను వేరు తనువు వేరు అనుజ్ఞప్తిలో బ్రతుకుతూ పాపకర్మల నుండి బయట పడాలని బోధించారు.ఈ ప్రచార కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదికలైన భువనగిరి, చేర్యాల, తొర్రూరు, మహబూబాబాద్, హుజూరాబాద్ కమిటీ సభ్యులు దేవేంద్ర, శంకర్, రాము, లింగస్వామి, భాస్కర్, బుచ్చిబాబు, రామకృష్ణ, అశోక్ , నితిన్, కవిత, లలిత, మంజుల , మాధవి, లావణ్య, శ్రీరామ్, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు




## మహర్షి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఏఐ గ్రూపులో అడ్మిషన్లు ప్రారంభం

సూర్యాపేట టౌన్, జూన్ 07, (ప్రభాతవార్త):



జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫస్టియర్ బీఎస్సీ(ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్) గ్రూపులో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ప్రవేశాలకై నిర్వహించే దోస్త్ ద్వారా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులో సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల్లో మొదటిసారిగా తమ కళాశాలలో డిగ్రీలో ఏఐ కోర్సు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. నేటితో దోస్త్ సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్, రేపటితో వెబ్ ఆప్షన్స్ ముగియనున్నట్లు తెలిపారు.భవిష్యత్ లో ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులో అడ్మిషన్ కావాలనుకునే విద్యార్థులు దోస్త్ సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ లలో వెబ్ ఆప్షన్లలో తమ కళాశాలను ఎంపిక చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు కళాశాలలో నేరుగా గానీ లేదా సెల్ నెంబర్స్ 99514 17784, 95534 34186 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

తుంగతుర్తి . జూన్ 7. , ప్రభాతవార్త:



బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు శనివారం తుంగతుర్తి మండలంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలతో పాటు మసీదులో ముస్లిం మత పెద్ద మోలానా అబ్దుల్ అహద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం ముస్లింలు సోదరులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు ఎండి.జాన్, మజీద్, ఉస్మాన్, లాలు, అన్వర్, అమీర్, భాష, ఫజిలోద్దీన్, అలీసాబ్, అటల్ పీరా, అబ్దుల్, షబ్బీర్, కరీం, నబి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజలుసద్వినియోగం చేసుకోవాలి.

తుంగతుర్తి. జూన్ 7. ప్రభాతవార్త:

రిటైర్డ్ టీచర్ విశ్రాంతి భవనంలో సోమవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేట ఐ లైన్స్ క్లబ్, తుంగతుర్తి లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లైన్స్ క్లబ్ డిఎం కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో నూతన లైన్స్ క్లబ్ మెంబర్షిప్ కోసం మండలంలోని ఆసక్తి గలవారు ,సమాజానికి సేవ చేయదలచిన వారు ఆధార్ కార్డ్ ,2 పాస్పోర్టు ఫోటోలతో, తుంగతుర్తి లైన్స్ క్లబ్ మెంబర్ విశ్రాంతఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు పాలవరపు సంతోష్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో ఉచిత పరీక్షల తో పాటు సూర్యాపేట లైన్స్ క్లబ్ లో ఆపరేషన్ సౌకర్యం కల దని తెలిపారు. ఈ అవకాశాన్ని తుంగతుర్తి మండల పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ ఉప్పుల రాజేంద్రప్రసాద్, జోన్ చైర్ పర్సన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, రీజనల్ చైర్ పర్సన్ కొండా సంతోష్ ,సభ్యులు పులుసు వెంకన్న ,ఒరుగంటి సుభాష్, ఒరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన

హుజూర్‌నగర్ రూరల్,జూన్7,(ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా మెరుగైన విద్య లభిస్తుందని జడ్పిహెచ్ఎస్ కరక్కాయలగూడెం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండలంలోని కరక్కాయలగూడెం గ్రామంలో 2025-26 విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఎన్రోల్మెంట్ డే నిర్వహించారు.కార్యక్రమం లో ఇంటింటి సర్వే చేసి ప్రభుత్వ పాఠశాలల్లో లభించే సదుపాయాల గురించి గ్రామంలోని విద్యార్థులతల్లిదండ్రులకు వివరించారు. పాటశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు ,ఉచిత నోట్‌బుక్, మధ్యాహ్నం పౌష్టికభోజనం, ఇంగ్లీష్ మీడియం లో బోధన, కంప్యూటర్ ద్వారా డిజిటల్ క్లాసులు ,ఫ్రీ యూనిఫాం విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. బాగా చదివిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా మెరిట్ స్కాలర్ షిప్ లు ఇస్తున్నట్లు,గతేడాది10వ తరగతిలో సాధించిన 100 ఉత్తీర్ణత గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, ఎం నాగ మోహన్‌రావు, బి వెంకన్న , పి అంజయ్య, జడ్పిహెచ్ఎస్ , ఎంపీపీఎస్ కరక్కాయలగూడెం పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ కి కొత్తపల్లి ప్రభాకర్ ఎనలేని సేవలు

హుజూర్‌నగర్ రూరల్,జూన్7,(ప్రభాతవార్త):

మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొత్తపల్లి ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందారు.శనివారం ఆయన పార్థీవదేహానికి హుజూర్‌నగర్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ , హుజూర్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ నివాళులర్పించారు.కొత్తపల్లి ప్రభాకర్ లక్కవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషిచేశారని వారుఅన్నారు.నివాళులు అర్పించిన వారిలో లక్కవరం గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చౌగాని సైదులు ,మాజీసర్పంచ్ ,ఎంపీటీసీ చామకూరి గురుపాదం,కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులు చామకూరి మధు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జార్జి ,మెరిగ రామయ్య ,సీతయ్య ,కీతచంద్రరావు,సుందర్ రావు, పాల్గొన్నారు.



## కొత్తలూరులోని పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన బుసిరెడ్డి

పెద్దవూర జూన్ 7 ప్రభాతవార్త

కొత్తలూరు గ్రామంలో పలు కుటుంబాలను శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సాయం అందజేశారు. కామసాని రామకృష్ణారెడ్డి ద్వారా పలు కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కొత్తలూరు గ్రామంలో ఇటీవల దేవేందర్ అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని వారికి,కమ్మంపాటి సత్తెమ్మను పరామర్శించి, గ్రామ చిన్నారి కుంటిగొర్ల హేమ ఇటీవల మరణించారని తెలుసుకొని వారి తల్లిదండ్రులు అయినటువంటి కోటేష్‌సరితలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,సుంకిశాల తండా మాజీ సర్పంచ్ జ్యోతి రామకృష్ణ నాయక్,కామసాని రామకృష్ణారెడ్డి,కుంటిగొర్ల నరసింహ,రాగం కోటేష్,రాగం నాగేష్, సింగం శ్రీహరి, రాగం కోటయ్య,గోలి భిక్షం,నులక సిద్దార్థ్ రెడ్డి,గోలి నాగయ్య,నక్కల కృష్ణారెడ్డి,గజ్జల శివారెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,పోలోజు రమేష్ చారి,ఇస్రం లింగస్వామి,నితిన్, అనుముల కోటేష్, అబ్దుల్ కరీం, కొత్తలూరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్లో జరిగే శాంతి, ఐక్యత మీడియా సెమినార్ ను జయప్రదం చేయండి

హుజూర్ నగర్ టౌన్, జూన్ 7, ప్రభాతవార్త

:భువనగిరి జిల్లా బీబీనగర్ బ్రహ్మకు మారీస్ సైలెన్స్ రిట్రీట్ కేంద్రం లో బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో జూన్ 8 ఆదివారం రోజున శాంతి, ఐక్యత, విశ్వాసాన్ని ప్రోత్సహించడం లో మీడియా పాత్ర అనే అంశం పై జరిగే సెమినార్ ను జయప్రదం చేయా లని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియే షన్ (టీజేఏ ) జిల్లా అధ్యక్షుడు ఎస్ కే సైదా పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, విశిష్ట అతిథిగా టీజేఏ, ఎన్ యూ జే (ఐ)ఫౌండర్ మాజీ చైర్మన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా మాజీ సభ్యులు ఉప్పు ల లక్ష్మణ్ లు హాజరవుతున్నట్లు ఆ యన తెలిపారు. ఈ సెమినార్ విజ యవంతానికి సూర్యాపేట జిల్లా నుండి భారీగా టీజేఏ జర్నలిస్టు సభ్యులు భారీ గా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు

# అనాథాశ్రమంలో జన్మదిన వేడుక

కేసముద్రం, జూన్ 7, ప్రభాతవార్త

తమ కూతురు మోక్ష జన్మదిన వేడుకను అనాథాశ్రమంలో నిర్వహించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు మండలంలోని బడితండాకు చెందిన బానోతు వీరన్న, ప్రియాంక దంపతులు. ఈమేరకు మహబూబాబాద్‌లోని దైవకృప అనాథాశ్రమంలో అక్కడి పిల్లల మధ్య శనివారం మోక్ష జన్మదిన వేడుక నిర్వహించారు. మోక్ష తన కిడ్డీబ్యాంక్‌లో దాచుకున్న రూ. 3వేలు ఇందుకోసం వెచ్చించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు పలక, పెన్సిళ్లు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రెవెన్యూ సదస్సుపై ముందస్తు అవగాహన


గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త

భూభారతి చట్టం అమలు చేస్తున్న క్రమంలో రైతుల సమస్యల గురించి తెలుసుకునేందుకు ప్రభుత్వ పరంగా కొన్ని రోజులుగా గ్రామగ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం ఇప్పటికే గూడూరు మండలంలోని సుమారు పది గ్రామాల్లో సదస్సులు నిర్వహించిన రెవెన్యూ అధికారులు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రెవెన్యూ సదస్సుల నేపథ్యంలో మండలంలోని మట్టెవాడ గిరిజన గ్రామంలో గ్రామస్తులు కొందరు ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. భూభారతి ద్వారా తమ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులో ఏ విధంగా దరఖాస్తులు చేసుకోవాలన్న దానికై ముందుగానే గ్రామ రైతులను సిద్ధం చేసేందుకు శనివారం ఆ గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూలు ప్రకారం ఈనెల 11న మట్టెవాడ గ్రామంలో అధికారులు సదస్సు నిర్వహించనున్నారు. గ్రామంలో చాలా మంది రైతులు చాలా రకాలుగా గత కొంతకాలంగా భూ సమస్యలను ఎదుర్కొంటున్న క్రమంలో వాటిని అధిగమించేందుకు ఈ రెవెన్యూ సదస్సులను ఎలా ఉపయోగించుకోవాలన్న దానిపై శనివారం అక్కడి గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఇందులో ఆ గ్రామానికి చెందిన అడ్వకేట్ వాసం ఆనందకుమార్ పాల్గొని భూ సమస్యలపై భూభారతి చట్టం ద్వారా ఏవిధంగా పరిష్కారం పొందాలో, రెవెన్యూ సదస్సుల్లో ఏ విధంగా దరఖాస్తులు చేసుకోవాలో రైతులకు వివరించారు. గ్రామ శివారులో భూములు సాగు చేసుకుంటున్న అనేక మంది రైతులు తమ భూముల వివరాలు రెవెన్యూ రికార్డులలో నమోదై లేని కారణంగా ప్రభుత్వ పరంగా అందే రైతు భరోసా, రైతు భీమా, కిసాన్‌యోజన వంటి స్కీమ్స్ ద్వారా లబ్ది పొందలేకపోతున్నారని, ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్న క్రమంలో భూ సమస్యల పరిష్కారం దిశగా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలోనే రైతుల ద్వారా వాటిని తెలుసుకుంటున్నదని రైతులకు వివరించారు. హక్కు పత్రాలు కలిగి ఉన్న రైతుల భూమి వివరాలను కూడా రెవెన్యూ అధికారులు భూభారతి పోర్టల్‌లో నమోదు చేయాలని కోరారు.




## సిపిఐ మర్రిగూడ మండల నూతన కమిటీ ఎన్నిక

మర్రిగూడ,7జూన్,(ప్రభాతవార్త):



మర్రిగూడ మండల కేంద్రంలో సిపిఐ మండల మహాసభ విజయవంతంగా జరిగిందని,సభలో కొత్తగా ఏర్పాటైన మండల కార్యవర్గాన్ని నేతలు జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు ప్రకటించినట్లు సిపిఐ మండల నాయకులు తెలిపారు.సిపిఐ మండల కన్వీనర్‌గా బుర్ర శేఖర్‌ని ఏకగ్రీవంగా ఎన్నున్నట్లు తెలిపారు.అలాగే ఏడుగురు సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.కమిటీలో మండల కౌన్సిల్ 31 సభ్యులు,మండల కార్యవర్గం ఏడుగురు సభ్యులు ఈదుల భిక్షంరెడ్డి,బూడిద సురేష్,బుర్ర శేఖర్,ఆకుల రఘుమయ్య,ఎరుకల నిరంజన్,జక్కల అంజయ్య,ఇస్కిల్ల మహేందర్‌లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు విషయాలపై పార్టీ నాయకులు,కార్యకర్తలు చర్చించినట్లు ,గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి గిరి,అయితగోని వెంకటయ్య,చిలువేరు రామచంద్రం,చెల్లం పాండ రంగారావు,వేముల సత్తయ్య,బొల్లం యాదయ్య,ఎండి నజీర్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

పెద్దవూర జూన్ 7 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ, పెద్దవూర మండల కార్యవర్గ సమావేశం శనివారం మండల అధ్యక్షుడు పలస రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు ఏరుకొండ నరసింహ హాజరై మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ సారథ్యంలో గత 11 సంవత్సరాలుగా సమర్థవంతమైన, నిర్ణయాత్మకమైన నాయకత్వంలో ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచి, వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ముందుకు సాగుతుందన్నారు. అలాగే ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశం చూసి యావద్దేశం గర్విస్తుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమలను వివరించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చందా వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ పద్మ, మండల ఉపాధ్యక్షులు జూలకంటి మట్టారెడ్డి రామావత్, సుమన్ నాయక్, మండల నాయకులు శీను, గణేష్, నిరంజన్, లింగయ్య, ఆంజనేయులు, బూత్ అధ్యక్షులు జానపాటి నాగయ్య, లక్ష్మణ్, సైదా నాయక్, శారద, నరేష్, గిరి, వెంకన్న, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండకు దళితరత్న అవార్డు

హాలియా, ప్రభాతవార్త, జూన్ 7:

గత రెండు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అనుబంధ సంఘమైన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్లో గ్రామస్థాయి నుండి మొదలై మండలం, నియోజకవర్గ డివిజన్ జిల్లా కో ఆర్డినేటర్ గా ప్రస్తుత ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు గా అనుముల మండలం చల్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ముదిగొండ వెంకటేశ్వర్లు 20 సంవత్సరాలు మాదిగ ఉపకులాలకు వర్గీకరణ ఫలాలతో పాటు వృద్ధులు , వితంతువులు , వికలాంగుల పెన్షన్ పెంపు , యూటీ అంటే యుద్ధమే , ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డు మరియు రేషన్ కోట 6 కేజీలకు పెంపుతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో రాజీలేని కార్యాచరణతో జాతి కోసం నిరంతరం శ్రమను నమ్మి సేవ చేసినందుకుగాను నా శ్రమను చేసిన సేవను గుర్తించి శనివారం హైదరాబాదులోని బేగంపేట టూరిస్ట్ ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ జగ్జీవన్ రామ్" మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డును అందుకోవడం జరిగింది. ఈ అవార్డు అందుకున్న ముదిగొండ వెంకటేశ్వర్లను బంధువులు , స్నేహితులు , ఉద్యమకారులు పలు సంఘాల నాయకులు అభినందించారు.

## బక్రీద్ పర్వదిన సందర్భంగా ఈద్గాలో నమాజ్

సూర్యాపేట టౌన్, జూన్ 07, ప్రభాతవార్త:

అనంతరం మీడియాతో పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ, ధానధర్మాలు చేస్తూ.. పేదల ఆకలి తీర్చే పండగ బక్రీద్ అని అన్నారు.సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, ఫరూక్, తండు శ్రీనివాస్ గౌడ్, నిమ్మల వెంకన్న, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, పిల్లల రమేష్, ముస్లిం సోదరుల నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## నవోదయలో ప్రవేశానికి దరఖాస్తులు జూలై 29 తుది గడువు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నవోదయ విద్యాలయాల్లో 202627 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఆన్లైన్లో జూలై 29 వరకు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరవ తరగతిలో నవోదయ లో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 13 డిసెంబర్ 2025న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాకు 80 సీట్లు కేటాయించారు. నల్లగొండ జిల్లాలోని చెలకుర్తిలో జవహర్ నవోదయ విద్యాలయం ఉంది. ఆరవ తరగతి నుంచి 12వ తరగతి వరకు తరగతులను నిర్వహిస్తున్నారు. ఉచిత విద్య, వసతి సౌకర్యాలు కల్పించారు. నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో చేరగోరే విద్యార్థులు ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతూ 2014 మే 1 నుంచి 2016 జూలై 31 మధ్యలో జన్మించి ఉండాలి. ఈ నిబంధన ఎస్సీ ఎస్టీ తోపాటు అన్ని వర్గాల వారికి వర్తిస్తుంది. ప్రవేశ పరీక్ష ఈ ఏడాది డిసెంబర్ 13న ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు రెండు గంటలపాటు నిర్వహిస్తారు. సీట్ల కేటాయింపులో రిజర్వేషన్ అమలు చేస్తారు. ఆరవ తరగతిలో 80 సీట్లు ఉండగా 75!! సీట్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, 25 శాతం సీట్లు పట్టణ ప్రాంత విద్యార్థులకు కేటాయించారు. గ్రామీణ ప్రాంత రిజర్వేషన్ వర్తించాలంటే 3,4,5 తరగతులు గ్రామీణ ప్రాంతాల్లో చదివి ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీలలో చదివిన గ్రామీణ ప్రాంత రిజర్వేషన్ వర్తించదు. ఎస్సీలకు 15!! ఎస్టీలకు 7.5!! బాలికలకు మొత్తం సీట్లలో 1/3 రిజర్వేషన్ సౌకర్యం ఉంది. విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న ఫారంలో పేర్కొన్న భాషలోనే ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారంలో ప్రవేశపత్రంలో పరీక్ష మాధ్యమం ఒకేలా ఉండే విధంగా చూసుకోవాలి. రెండు గంట ల పరీక్ష సమయంలో 80 ప్రశ్నలకు జవాబులు రాయాలి. ప్రవేశ పరీక్షకు ఆరు మాసాల సమయం ఉన్నందున విద్యార్థులు ఇప్పటినుంచే మంచిగా ప్రిపేర్ అవుతే సీటు సాధించవచ్చు. విద్యార్థులు కోచింగ్ కూడా తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సూర్యాపేట టౌన్, జూన్ 07, ప్రభాతవార్త:

100 రోజుల ప్రణాళికలో భాగంగా 6వ రోజు సూర్యాపేట పట్టణంలోని 6 వ వార్డు దాసాయిగూడెం నందు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరు అయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షి ంచు కోవాలి అని అన్నారు.. అదే విధంగా గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇంట్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి ఇవ్వాలి అన్నారు,వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు, వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి ని టెస్టింగ్ చేయించుట జరిగింది.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.మరియు చిరు వ్యాపారాలు చేసుకొనే వారికి గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాలు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,మరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొని శిధిలావస్థలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికి నోటీసు లు జారీచేయుట జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ ఇ తిరుమలయ్య , యాదగిరి ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ వార్డ్ అధికారి ధరావత్ నవీన్ వసీం తదితరులు పాల్గొన్నారు..



## భూ భారతి ధరఖాస్తులపై ప్రతి రైతుకు రశీదు ఇవ్వాలి

చౌటుప్పల్, జూన్ 7 ప్రభాతవార్త



భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు దరఖాస్తులు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆకుల ధర్మయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలే పరిష్కారంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని, ప్రతి రైతు భూ సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలన్నారు. చౌటుప్పల్ రెవిన్యూ పరిధిలోని ప్రతి సర్వే నెంబర్ను పూర్తిగా సర్వే చేసి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అన్యాక్రాంతమౌతున్న చెరువులు, కుంటలను పరిరక్షించి పూడిక తీసి వర్షం నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మున్సిపల్ కమిటీ అధ్యక్షునిగా బొడ్డు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల ధర్మయ్య, కోశాధికారిగా పర్నె ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా సప్పిడి శ్రీనివాస్రెడ్డిలు ఎన్నికయ్యారు. సమావేశంలో పట్టణ సిపిఎం అధ్యక్షులు గోశిక కరుణాకర్, అంతటి అశోక్, బోయ యాదయ్య, కృష్ణ, మహేష్, పాండు, ఐలయ్య, చంద్రయ్య, శ్రీనివాస్రెడ్డి తదితరులున్నారు.

## సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

### బూర్గు కృష్ణారెడ్డి

చౌటుప్పల్, జూన్ 7 ప్రభాతవార్త



కేంద్రంలోని మోదీ సర్కార్ ఆధునిక కాలంలో సమాజాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి ఆరోపించారు. సిపిఎం మండల కమిటీ సమావేశం రాగీరు కిష్టయ్య అధ్యక్షతన శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్టలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షనా తరగతులను జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారం కోసం సిపిఎం, ప్రజా సంఘాలు ఉద్యమాలను నిర్వహించడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, బీరిక సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, అంతటి అశోక్, బోదాసు వెంకటేశం, కొండె శ్రీశైలం, బోయ యాదయ్య, కొంతం సుశీల, చెరుకు లక్ష్మమ్మ, మీసాల శ్రీను తదితరులున్నారు.

## ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి

భువనగిరి రూరల్ జూన్ 07 ప్రభాతవార్త



:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆదేశానుసారం పట్టణంలోని 3, 7, 26వ వార్డులలో ప్రతి ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వడం పట్ల మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇంటి చుట్టుపక్కల మురికి నీరు నిలువ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయాలని 18 పారిశుద్ధ్య వాహనాలకు ఉన్నటువంటి మైక్ సెట్స్ ద్వారా ఆడియో అనౌన్స్మెంట్ వినిపించారు. చెత్తలను వేరు చేసి పారిశుధ్య వాహనాలకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, రిసోర్స్ పర్సన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపకార వేతనాలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక







నాగారం జూన్ 07 ప్రభాత వార్త

నాగారం మండల పరిధిలోని పసునూరు తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (విలీలీళి) కు ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన ఎర్ల ఆర్యన్ మార్గం శ్రీతన్ ధారావత్ శరత్ లు ఎంపికయ్యారు అన్నారు.ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరానికి రూ.12వేల చొప్పున 9వ నుండి 12వ తరగతి వరకు ఉపకార వేతనం పొందుతారని తెలిపారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## మొక్కలే మానవాళికి ప్రాణదాతలు



నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 7

మనం నేడు నాటే మొక్కలే రేపటి మన పిల్లలకు ప్రాణదాతలు, అటువంటి మొక్కలను పెంచడంతో పాటు పర్యావరణ రిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు మహా సేన యూత్ సభ్యులు.శనివారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు మహాసేన యూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి అందరికీ మొక్కల ప్రాముఖ్యత మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహాసేన యూత్ అధ్యక్షులు మేడి కిరణ్ కుమార్,దండు కిరణ్ కుమార్ ,నవీన్ ,చింటూ, ప్రవీణ్ ,వాసుదేవ్ ,దిలీప్ ,గణేష్, ప్రసాద్ ,హరి ,మేడి శివకుమార్ ,మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదింటి అడపడుచులకు వరం కళ్యాణలక్ష్మి పథకం

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త*





పేదింటి అడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ మండల, పట్టణానికి చెందిన 300మందిలబ్ధిదారులకుకళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డినాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల, రైతుల, రైతు కూలీల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం అదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన తాగునీరు, సాగునీరు, రోడ్లుతదితర మౌళిలక వసతుల కల్పనకు ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందుతాయని, అందులో ఎలాంటి అపోహలకు అస్కారం లేదన్నారు. తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరిబసవయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి అవుల రజితదేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఎస్‌కె జిందా, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, కట్టెబోయిన రామలింగయ్యయాదవ్, గుండు నరేందర్‌గౌడ్, జెట్టి లింగయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లుదేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, చిలుకూరి బాలు, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 25వ వార్డుకు చెందిన బుసిరెడ్డి రమేష్‌రెడ్డి-సువర్ణ కుమార్తె సుష్మకు ఒక లక్షా 16వేల కళ్యాణ లక్ష్మి చెక్కును స్థానిక ఎమ్మెల్యే క్యాంపులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) చేతులమీదుగా 25వ వార్డు ఇంచార్జిగోదాల జానకీరామ్‌రెడ్డితో కలిసి అందజేశారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్. అజారోద్దీన్, లక్ష్మణ్, శ్రీనివాస్‌రోథోడ్‌లున్నారు.

# కంఠమహేశ్వరస్వామికి బిఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు

**హాజరైన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల**

*మర్రిగూడ,7జూన్.ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలం యరగండ్లపల్లి మండలంలో గల శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూల్లో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్ క్యామ మల్లేష్, మాజీ కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, బిసిసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిఖర కలశ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశధారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భగవంతుని ఆశిస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు సంస్కృతి సాంప్రదాయాల మనుగడకు తోడ్పడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగిఉండి భగవంతుని ఆశిస్సులు పొందాలని కోరారు. ఆలయ పున:నిర్మాణానికి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. వారితోపాటు మాల్ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపిపి అనంత రాజుగౌడ్, మాజీ వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్, రైతుబంధుసమితి మండల మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, సహకార సంఘం చైర్మన్‌లు పందుల యాదయ్యగౌడ్, బాలం నరసింహ, మాజీ ఎంపిటిసిలు ఊరిపక్క సరిత నగేష్, మారగోని రామన్న, మాజీ సర్పంచులు చెరకు లింగం గౌడ్, ఐలి లక్ష్మినరసింహ, సీనియర్ నాయకుడు రామిడిఆ వెంకటరమ ణా ఒడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ముదం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి హాజరైన నాయకులను గౌడసంఘం పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం బిఆర్ఎస్ యువజన నాయకడు వల్లంల విమల సంతోష్‌యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కంఠమహేశ్వరస్వామి ఉత్సవకమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మును'గోడు'ను పట్టించుకోని అసమర్ధ ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 7 ప్రభాతవార్త*



మునుగోడు నియోజవకర్గ ప్రజల గోడును పట్టించుకోని అసమర్థ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి ఆరోపించారు. శనివారం నారాయణపురం మండల బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధయనక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో దేశం ప్రపంచంలోనే 4వ స్థానంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం సారాకం దిశగా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతుందన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్‌తో పాటు 2014కు ముందు మన దేశంలో 36 శాతం ఉన్న పేదరికంను గత 11 ఏళ్ల మోడీ పాలనలో 9 శాతానికి తగ్గిందన్నారు. దేశంలో డిజిటల్ చెల్లింపులతో ప్రపంచం మొత్తంలో దేశం వాటా 40 శ్శాతానికి పెరిగిందన్నారు. ఇలా మోడీ ప్రభుత్వం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న దాన్ని నేడు అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘన బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలదేనన్నారు. మునుగోడులో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన సొంత వ్యాపారాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడని, రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, సోమ నర్సింహా, బచ్చగోని దేవేందర్, జక్కలి రాజు, దర్శనం వేణు, భాస్కర నర్సింహా, వంగరి రఘు, సూరపల్లి శివాజీ, నందగిరి జగత్‌కుమార్, జక్కర్తి భిక్షం, ఆత్కూరి రాములు, నరేందర్, కిరణ్, వెంకటేశం, సుదాకర్‌రెడ్డి, కట్కూరి లక్ష్మి వెంకటేశం, ఎలిజాల శ్రీను, సుర్వి వెంకటేశం, జక్కర్తి నర్సింహా, బీరయ్య, వినోద్‌కుమార్, లక్ష్మినారాయణ, కుకుడాల మహేందర్‌రెడ్డి, సుర్వి లింగస్వామి, గిరిబాబు, మంజునాధ్‌రెడ్డి, మల్లేశం, శ్రీశైలం, అంతటి వెంకటేశం, జంగారెడ్డి, జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యదర్శులుపాల్గొన్నారు.

# తెలంగాణ సాధించిన కేసీఆర్ ను తిట్టడానికే సీఎం రేవంత్ రెడ్డి ఆలేరు సభ

**- చిరుమర్తి లింగయ్య**

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 7*

తెలంగాణ సాధించిన కేసీఆర్‌ని తిట్టడానికే సీఎం రేవంత్ రెడ్డి ఆలేరు సభ పెట్టుకున్నారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు, శనివారం నాడు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీగా బీఆర్ఎస్ స్వాగతం పలికింది తప్ప ఎక్కడ అడ్డుకోలేదని అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ఒరగబెట్టింది ఏమి లేదు, చిల్లర మాటలు, తిట్ల దండాకలతోనే సమయం వెళ్లదీస్తుందని మండిపడ్డారు. ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ను తిట్టడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు, ఇప్పుడు జిల్లాలో ఉన్న కాంగ్రెస్ హేమాహేమీలే అప్పుడు రైతులను రెచ్చగొట్టి ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డుపడ్డారు, బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన గంధమల్లకు మళ్లీ శంకుస్థాపన చేయడం సిగ్గుచేటనీ ఎద్దేవా చేశారు, నాడు కాంగ్రెస్ నాయకులు అడ్డం పడిన ప్రాజెక్టు ఇప్పుడు నిర్మిస్తారా? కాళేశ్వరం కూలిపోయింది అని అబద్దాలు చెప్పారు. రేవంత్ రెడ్డి అబద్దాలతో సభను సాగించారు, కాళేశ్వరం, మల్లన్న సాగర్ లేకుండా గంధమల్లకు నీళ్ళు రావు అనేది కాంగ్రెస్ నాయకులు గ్రహించాలి, యాదగిరి క్షేత్ర సన్నిధిలో మెడికల్ కళాశాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 182 కోట్లు మంజూరు చేసి, హరీష్ రావు శంకుస్థాపన చేశారు, చేసిన పనులకే శంకుస్థాపన చేయడం అనేది సిగ్గు చేటని విమర్శించారు, యాదాద్రిని యాదగిరిగుట్ట గా మార్చడాన్ని ఏవరు స్వాగతించలేదు, వందల సంవత్సరాలైనా కేసీఆర్ పేరు యాదగిరి క్షేత్రంపై సువర్ణక్షత్రాలతో చెక్కబడే ఉంటుందనీ, పదేండ్లు కేసీఆర్ సంపద సృష్టిస్తే కాంగ్రెస్ కొల్లగొడుతున్నారనీ విమర్శించారు, కేసీఆర్ ఆనవాళ్ళు లేకుండా చేయడం ఏవరి తరం కాదు, ప్రపంచ సుందరీమణులు వచ్చినప్పుడు చూపెట్టినవి కేసీఆర్ ఆనవాళ్ళు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నిర్మాణాలు ప్రపంచ సుందరీమణులకు ఎందుకు చూపట్టలేదనీ ఆయన ప్రశ్నించారు, దాదాపు అన్ని నియోజకవర్గాల్లో పోలీసులు, అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారనీ, రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే, కేసీఆర్ ను తిడుతుంటే ప్రజలు బాధపడుతున్నారనీ తెలిపారు, రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వకపోవడంతోనే రైతులు ఆలేరు సభకు రాలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఏవరు సంతోషంగా లేరనీ ఆయన అన్నారు, మొత్తంగా కాంగ్రెస్ సభ అట్టర్ ఫ్లాప్ అయిందని చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దోసపాటి విష్ణుమూర్తి, బ్రాహ్మణవెల్లెంల మాజీ ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, షాపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్, నాయకులు దుబ్బాక శ్రీధర్, పక్కీర్ సత్తిరెడ్డి, జినుకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

